


గురువులు

ఆదిశంకరాచార్య

ఆదిశంకరుల ఆత్మ బోధము





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120028962

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరామచంద్రాయ నమః.

ఆత్మబోధము

మ॥ జె. కృష్ణరావు. బి. యె. బి. యల్. గారిచే

తొలిపలుకు.

ఈ యాత్మబోధము చూపునకుఁ జిన్నదిగా నగు పట్టిన‌ను నిజమునుకు మహా గ్రంథము. శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యజగద్గురువుల వారిచే విరచితము. చిత్తూరు పురవాస్తవ్యులును న్యాయవాదులును, ఆస్తికరత్నములును, కవితా రాసిక్యసంపన్నులును అయిన మ॥ జె. కృష్ణరావు బి. యె, బి. యల్. గారు ఈ యాత్మబోధ సంస్కృతకృతి శ్లోకములకు అనుసరణముగాఁ దెలుఁగుకందముల నందముగా రచియించిరి. శ్రీవారాత్మబోధ నొందియే యీయాత్మబోధ గ్రంథంబుం దెల్గించిరని యీకందంబుల యందలి భావంపుంబొందికనుబట్టి చెప్పనయ్యెడిని. శ్రీవారుజ్ఞానవయోవృద్ధులు, శాంత్యాది సద్గుసంపన్నులు. వారీ 'యాత్మబోధము' తొల్తను వృత్తములుగా వ్యాఖ్యార్థము వచ్చునట్లు వ్రాసిరి. వీ రింకను 'మాతృపటము' 'శ్రీ వేంకటేశ్వర స్తవము' మొ॥ గ్రంథములను రచియించిరి. అట్టి వా రొనర్చిన యీ పొత్తముతప్పక లోకోపకారకముగా నుండఁగలదు.

బంగారమునకుఁ బరిమళం బబ్బినట్లుగా శ్రీవారాంధ్రీకరించిన యీ గ్రంథరాజంబునకు (లోకవ్యాపనార్థముగా మిక్కిలి యవసరంబయిన) అర్థాదివివరణంబులను పండితోత్తములును, సుప్రసిద్ధశతావధానులును, శ్రీబ్రహ్మేశ్వరపు

రాణ శ్రీబ్రహ్మవైవర్తమహాపురాణాద్యనేక గ్రంథకర్తలును అగు ఈయూరి క్రిష్టియన్ కాలేజీపండితులు-శ్రీకవిభూషణ శతావధాని విద్వాన్. దో.మూ. వేంకటస్వామి గుప్తగారు రచియింపుటయేర్పడినది. వివరణసందర్భములో-వేదాంతవిషయకముగానంతయవసరముగాఁ దోఁపకపోయినను శ్రీగుప్తగారు అలంకారాది నిరూపణంబుగూడ నక్కడక్కడఁ చేయుటంచేసి-యీ పొత్తము సంస్కృతాంధ్రసారస్వతవిద్యార్థులకుఁగూడనుపయోగపడునట్లు గావించియున్నారు. అంతియ కాక యియ్యలంకారాదనిరూపణంబునంచేసి, శ్రీమదాదిశంకరాచార్యుల వారంతటి వైరాగ్య సంపన్ను లయియుండినప్పటికిని భాషవిషయంబునందు వారెంత జాగ్రత్తతో నుండినదియును శ్రీ జె. కృష్ణరావుగారి పద్యాంధ్రీకరణం బెంతటి నైపుణ్యంబుతో జేయఁబడినదియును దెల్పఁబడుచున్నది.

శ్రీ జె. కృష్ణరావుగారి తెల్గింపు అనర్గళముగాను మనోహారముగాను ఉన్నది."ముక్కస్యముక్కార్థః" తెలిఁగింపు గాక- కొందఱి తెలిగింపుంబలె " గార్దెభటుకమ్ " పద్ధతి నవలంబింపక- తెలుఁగుతనంబును గోల్పోక భాషాదేవత కొక నవీనాలంకారము కాఁగలదనుటకు సందియంబు లేదు. తక్క సాహిత్య గ్రంథములను భాషంతరీకరించుటలో వార వచ్చినను నంతగా నపాయ ముండదు. కాని వేదాంత గ్రంథంబులను వైద్య గ్రంథంబులనుభాషాంతరీకరించుచో భావంబు పెడత్రోవఁబట్టినచో తద్జ్ఞానంబునకు దేహంబునకు నపాయంబు కల్గును గదా? శ్రీ వారి తెలిఁగింపునందా జాగ్రత్తయును హెక్కువగాఁ గైకొనఁబడినది.

మొదటను శ్రీగుప్తగారి కందిన శ్రీయాంధ్రీకరణములో 20, 64, 65, 68, వ శ్లోకములయిన "ఆత్మచైతన్య" "దృశ్యతేశ్రూయతే" "సర్వగంసచ్చిదాత్మానం" "దిగ్దేశకాలాద్యనపేక్ష్య" అనువాని తెలిగింపు లుండ లేదు. దానం జేసి ఆ శ్లోకములకు శ్రీగుప్తగారే తెలుఁగు పద్యములు వ్రాసి వివరణము తయారుచేసి యుండిరి. కాని యిటీవల సదరు శ్లోకముల పద్యములు గూడ శ్రీ జె. కృష్ణరావుగారి యెండకాలపు సెలవులలో నాకు నొసంగిరి. కాన ఈ పద్యములనే సముచిత స్థానముల యందు సవివరణముగా శ్రీగుప్తగారమర్చి తమ పద్యములను సవివరణముగాఁ బాఠాంతరములుగాఁ జేర్చి యున్నారు.

శ్రీమదాదిశంకరులవారు జగద్గురువులు, వారొసంగిన వేదాంతజ్ఞానంబు ఈరీతిగా శ్రీ జె. కృష్ణరావుగారి చేతను శ్రీ దోమా - వేంకటస్వామిగుప్తగారి చేతను ఆంధ్రలోకంబునకుఁ బంచిపెట్టఁబడుచున్నది. ఆంధ్రవిద్యార్థులు గూడ ఈ గ్రంథరాజంబు నుపయోగించుకొని లాభంబు నొందుట కనుకూలముగా దొరతనమువారును విశ్వవిద్యాలయముల వారును ఈపొత్తంబును కళాశాలాదులలోఁ బాఠ్యగ్రంథముగా నియమింతురు గాత మని కోరుచున్నాను.

పరమాత్మునెల్లరకును శుభదుండగునుగాక.

ఇట్లు సుజన విధేయుఁడు.

మద్రాసు. జూలై - 34.
విద్వాన్. తాటిమాఁకులపల్లె. ఆరుముగం పిళ్లె,
తెలుఁగు పండితుఁడు, ముత్యాలపేట హైస్కూలు.

విజ్ఞాపనము.

"శంకర శ్శంకర స్సాక్షాత్" అనఁబరఁగిన శ్రీమ దాది శంకరాచార్యపరబ్రహ్మంబునకు నమస్కారంబు. చిత్తూరుపుర వాస్తవ్యులును అన్యాయ వాదులు గాని న్యాయవాదులును గీర్వాణాంధ్ర భాషావేత్తలును కవితారసికులును అత్మానాత్మ వివేకులును అయిన శ్రీ జే. కృష్ణరావు బి. యే. బి. యల్. గారిచే శ్రీమదాదిశంకరులవారియొక్క యాత్మబోధ గ్రంథము మనోహరంబుగా తెలుఁగు పద్దెంబులుగా నాంధ్రీకరింపఁబడినది. శ్రీమదాదిశంకరులవారి పొత్తమును బాగుగా నాంధ్రీకరించుటకు నెంతటి యధికారం బుండవలయునో ప్రత్యేకముగా చెప్ప నేల? ఈ తెలిఁగింపునుగూర్చి శ్రీవిద్వాన్ తా. ఆర్ముగంపిళ్లె గారి పొత్తమునందు వ్రాసిన పీఠికలో ప్రశంసించియున్నారు. దానిక్రిందనే నాసంతకము గూడనున్నట్లు భావింప నగును. నాకు సుమారొక సంవత్సరముక్రింద శ్రీవిద్వాన్ ఆర్ముగం పిళ్లెగారి స్నేహము లభించినది. వారిటీవల శ్రీ జె. కృష్ణరావుగా రొనరించిన యీ యాత్మబోధ పద్యమయాంధ్రీకరణము వ్రాఁత ప్రతిని నాకుఁ గాన్పించి దాని కెవ్వరిచేత నేనియును వివరణము వ్రాయించినచో బాగుగానుండునని వచియించి, అది శ్రీరావుగారి యిచ్ఛయనియుఁ దెల్పిరి. ఎవ్వ రెవ్వరో పేర్కొనఁబడిరి. కొందఱునాకును కొందఱువారికిని కొదద తీ

రుగురికిని కొంచెమో గొప్పయో యనేక కారణంబులంజేసి నచ్చె లేదు.

తుట్టతుద కెట్టెట్టులో యీవివరణభారము రణభార ముగా నాతలం జేరినది. ఇప్పట్టున నా రీతి పెత్తనమునకుం బోయి పెండ్లాడి నట్లయిన దేమో! అంతేకాక నాకు వయోవృద్ధత్వముగాని జ్ఞానవృద్ధత్వముగాని లేవు.

వివరణకార్యభార్యమును తలంబెట్టినది బహుశః శ్రీ అరుణగిరిపిళ్లెగారే యననోంపు. "పరగుణపరమాణూన్ పర్వతీకృత్య" అనునది సుజనలక్షణముగదా? వారి కోర్కిని నేను 'తథాస్తు'అని "చాపలాయప్రచోదితః" గా ఒప్పికొన్నాను. ఏపాటినిర్వహించినానో "ఆపరితోషాద్విదుషాం నసాధుమన్యే ప్రయోగవిజ్ఞానమ్" అను మహాకవ్యుక్తి ననుసరించి నిర్ణయింపం బాఠకమహాశయులదే భారము. పొంకమిందు బహుశః కొఱవడి యుండవోంపుననియును ఇతఃపరము వ్రాయు మద్గ్రంథములో నిట్టి లోపంబులు రాకుండునట్లు పెద్దలు నన్నాశీర్వదింతురు గాత అనిప్రార్థించుచున్నాను.

శ్రీ జే. కృష్ణరావు గారు ఆంధ్రీకరించిన ఆత్మబోధము. యొక ప్రాత వ్రాంతప్రతి శ్రీ పిళ్లెగారిచే నాకొసంగంబడినది. ఆపద్యములకు నిందుంజేర్కొనంబడిన రీతిగా వివరణము వ్రాయునప్పుడు శ్రీ మదాచార్యుల వారియొక్క మూలగ్రంథములోని 20, 64, 65, 68 సంఖ్యల శ్లోకములును అందులకు

శ్రీరావుగారి తెలిఁగింపు పద్యములును ఆప్రతియందుండలేదు. అప్పుడు నేను సాహసించి యీ శ్లోకములకుఁ దెలుఁగు పద్యములను వ్రాసి యీ యాచోటులం జొప్పించియుంటిని. కాని యిటీవల ఆశ్లోకములకు శ్రీకృష్ణరావు గారు వ్రాసియుండిన తెలిఁగింపు పద్యములు లభింపఁగా శ్రీఆకుమ్మగంపిళ్లైగారు వానిని చిత్తూరునుండి గైకొనివచ్చి నా కొసంగుటంచేసి ఆపద్యములకు వివరణము వ్రాసి వాని యథాస్థానములలో సమర్చినాఁడను. నాపద్యములనుగూడ (ఉండనిండని) సవివరణముగాఁ జేర్చినాను.

జ్ఞానానుభవముగల శ్రీ రావుగారి పొత్తములో నాపద్యంబులను జొప్పించుట "కాచంమణిం కాంచనమేకసూత్రే" అన్నట్లుండఁ గలదని నా నమ్మిక. ఈ నా సాహసము క్షమింప బడును గాత. *

ఈరీతిగా నేను శ్రీమదాచార్యులవారి పొత్తంబును బరికించు నవకాశము నా కేర్పడునట్లు ఈ యాత్మబోధ

---

* ఈవివరణము వ్రాయుచుండఁగాను నాకు శ్రీ కృష్ణరావు గారిచేఁ బంపఁ బడిన శ్రీవావిళ్ల వారిచేఁ బ్రచురింపఁబడిన శ్రీ ప్రజ్ఞానంద ఘనేంద్ర స్వామి విరచి తాంధ్రటీకాతాత్పర్య సహిత గ్రంథ ముద్రిత ప్రతియును మఱియొక స్నేహితుఁ డొసంగిన దేవనాగరలిపి పొత్తములఘువ్యాఖ్యా సమేతంబయి నదియును దోడ్పడినవి. కనుక నేను తత్తద్వ్యాఖ్యా ప్రచురణ కర్తలయెడలఁ గృతజ్ఞుఁడను.

గ్రంథమును రచియించిన శ్రీ జే. కృష్ణరావు గారి యందును తద్వివరణరచన కార్యమును నాయందు నియోగించిన శ్రీ విద్వాన్- తా. ఆఱుమగంపిళ్లెగారి యందును నేను కృతజ్ఞుడను.

పరమాత్ముం డెల్లరికిని సౌఖ్యదుం డగునుగాత.

ఇట్లు, బుధ విధేయుఁడు.

దోమా. వేంకటస్వామి గుప్త.

ఆంధ్రోపాధ్యాయుఁడు,

చెన్నపురి క్రైస్తవ కళాశాల,

మద్రాసు.

1935

ఓం నమో నారాయణాయ
15-6-87

శ్రీ

శుభం భూయాత్.

శ్రీ కృష్ణాయ నమః.

ఆత్మబోధము.

పీఠిక.

కం॥ శ్రీ దివ్యామృత సుఖసం ।
పాదన కార్యావరోధపటువిమతవిషా ।
ఖాదన ధీరుండగు న ।
య్యాదిమ శంకరుని భక్తి నారాధింతున్ ॥

(1) ఈ పద్యంబునకు శివపర్యాయంబుగాను శ్రీమదాది శంకరాచార్య పర్యాయంబుగాను రెండర్థంబులు కలవు.

శివపర్యాయము:—శ్రీ = శోభగల, దివ్య దేవతల యొక్క, అమృత సుఖసంపాదన కార్య = అమృతము వలని సౌఖ్యమునుపొందు పనికి, అవరోధపటు విమత=అడ్డగు గొప్ప శత్రువు వంటి, విష+ఆఖాదన ధీరుండు=విషమును మ్రింగు ధైర్యశాలి, అగు, అ + ఆదిమ=ఆ సర్వంబునకుం దొలివాం, డయిన, శంకరునిన్=శివునిని (సుఖమును గల్గించు వానిని) భక్తిన్=భక్తితో, ఆరాధింతున్=పూజించెదను.

ఆది శంకరా చార్యపర్యాయము:—శ్రీ సంపదచేత, దివ్య= మంచిదయిన, సుఖ సంపాదన కార్య = మోక్షము అను సౌఖ్యమును సంపాదించునట్టి పనికి, అవరోధ విమత = అడ్డగు చెడ్డమతము అను, విష + ఆ ఖాదన ధీరుండు + అగు = విషమును మ్రింగివేయు తెలివిగలవాఁడగు, ఆ = ఆ ప్రసిద్ధుఁడయి, ఆదిమ శంకరునిన్ = మొదటి శంకరాచార్యుల వారిని, భ క్తిన్ = భ క్తితో, ఆరాధింతున్ = సేవించెదను.

(శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య విరచితాత్మబోధ గ్రంథమునకు ఆంధ్రానువాదకులయిన శ్రీ జే. కృష్ణరావు గారు తమ యొక్క కార్యంబు సుఖముగా నెఱవేఱుటకుఁ గాను సర్వలోక శంకరుండయిన శంకరునకును ఆత్మబోధ గ్రంథమూలరచయిత లయిన శ్రీమదాదిశంకరులవారికి తాను నమస్కరించుట యర్థపడునట్లు మంగళా చరణముగా నిపద్యము వ్రాసినారు. శంభు స్తోత్రము సంపత్ప్రదము- "ఈశ్వరాద్ధనం విందేత్," శ్రీకారము కృత్యాదిని "అనుపద్ధతిని మంగళ ప్రదమగుటకు శ్రీకారముతోఁ బ్రారంభింపఁ బడినది. శంక రాదిశంకరార్థములు రెండును బొందింపఁబడి యుంటంజేసి శ్లేషాలంకారము.)

తాత్పర్యము:—శివపర్యాయము.- దేవత లమృతంబు సంపాదించుకొను నుద్యమంబునకు విఘ్నంబగునట్లు విసం బుద్భ

విల్లినది. దానిని ధైర్యముతో భక్షించిన శంకరునిని భక్తితో సేవించెదను.

ఆది శంకరాచార్య పర్యాయము:—మోక్షము సంపాదించు ప్రయత్నంబున కడ్డంబుగా నుండు దుర్మతంబు అనువిసంబు మ్రింగివేయు (ఖండించు) తెల్విగల ఆది శంకరాచార్యుల వారిని భక్తితో సేవించెదను. [చెడ్డమతంబు నవలంబించినచో మోక్షము లభింపదు.]

పయిని రీతిగా దైవంబయిన శంకరునిని కృతికర్తయయిన యాదిశంకరులను నీయనువాదయిత ప్రార్థించినట్లుగా రాఁబోవు పద్యంబునఁ దెలిపెడిని. ప్రారంభపద్యంబున - "ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశ" అను పద్ధతి ప్రకారము "సేవింతున్" అనుక్రియ యుపయోగింపం బడుటంజేసి నమస్కారమును, "విమతవిషాఖాదన ధీరుండగు నయ్యాదిమ శంకరుని" అనుచో దుర్మతభంజకజ్ఞానయుక్తుఁ డాదిశంకరాచార్యుఁడుగాఁ బల్కఁబడియుంటంజేసి వస్తునిర్దేశంబును నేర్పడియెడిని.)

కం॥ అని కృతికర్తను దైవం ।
బును మదినెక్కొలిపి యాత్మబోధమునాంధ్రం ।
బున విరచించెదఁ బండిత ।
జనోపచర్యాఫలమగు జ్ఞానముకల్మిన్ ॥

(2) అని, కృతికర్తను = గ్రంథకర్తను (ఆది శంకరాచార్యుల వారిని), దైవంబును-దేవునిని (శంకరునిని) మదిన్=మనస్సునందు, నెక్కొలిపి=నిల్పి, పండితజన + ఉపచర్యాఫలము+అగు=పండితులగు వారిసేవకు ఫలంబయిన, జ్ఞానము-తెల్వి, కల్మిన్ = ఉండుటంజేసి, ఆత్మబోధమున్- "ఆత్మబోధము" అను గ్రంథమును, ఆంధ్రంబునన్, విరచించెదను.

తాత్పర్యము:—అని గ్రంథకర్త యయిన శ్రీమదాది శంకరులవారిని పరమాత్ముండయిన శంకరునిని డెందంబునందు ధ్యానించి,పండితులను సేవించుటంజేసి యేర్పడిన తెల్విం జేసి యాత్మబోధం బను గ్రంథంబును నాంధ్రంబున రచియించు చున్నాడను.

శ్రీ రామచంద్రాయ నమః.

శ్రీమదాది శంకరాచార్యులవారి

"ఆత్మబోధ" గ్రంథ ప్రారంభము.

అవతారిక:—శ్రీమదాదిశంకరులవారు యంతుఁబొంతు నులేని దుఃఖమయంబయిన సంసారములోఁబడి కొట్టుకొను వారును కర్మవాసనలు గల మనంబులు గలవారును దుఃఖానుభవేచ్ఛ గలవారును అయిన జనుల దుఃఖంబును బాఁపు కొఱకు తాము లోకంబులకు అకారణబంధువులగుటవల్ల 'ఆత్మబోధ'మను గ్రంథమును వ్రాయు సంగతి తెల్పుచున్నాడు.

శ్లో॥ తపోభిః క్షీణపాపానాం, శాన్తానాం వీతరాగిణామ్ ।
ముముక్షూణా మపేక్ష్యోయ, మాత్మబోధో విధీయతే ॥

క॥ శాంతులు మోక్షాసక్త । స్వాంతులు నిర్ముక్త కిల్బిషవ్రాత తపో ।
వంతులు విదళిత సకల । భ్రాంతులు నీయాత్మబోధ పఠనార్హు లిలన్

టీక. ఇలన్ = భూమియందు, శాంతులున్ = శాంతి నొందినవారును, మోక్ష + ఆసక్త స్వాంతులున్ = మోక్షమునందు నిచ్ఛగల్గిన మనస్సుగల్గినవారును, నిర్ముక్త కిల్బిషవ్రాత = పాపసమూహములనుండి విడివడ్డవారైన (ఇందు సంస్కృతపద్ధతిగా బహువ్రీహికొఱకు "కలవారు" అర్థము తేల్చలేదు), తపోవంతులు = తపస్సుగలవారును, విదళిత సకల

భ్రాంతులు = ఎల్ల వితంబులయిన భ్రాంతులను వీడినవారును (ఇదియు బహువ్రీహి), ఈయాత్మబోధ పఠన + అర్హులు = ఈ యాత్మబోధ గ్రంథమును జదువ నర్హులు.

తా. ఈ లోకవ్యవహారంబుల విషయమున నుద్రేకంబు నుడిగి, మోక్షంబునం దిచ్ఛగొని తపంబువలనఁ బాపంబులను విడనాడి యే భ్రాంతియును లేనివారే యీ ఆత్మబోధ గ్రంథంబుం జేదువఁదగినవారు. (పయిని లక్షణంబులు లేనివారు చదివినచో వారిందలి సంగతులను జక్కఁగా నవగతం బొనరించుకొనఁ జాలరు.)

అవతారిక. తపోయోగాదుల కన్న మోక్షసాధనమునకీ యాత్మబోధ యెందుకు బాగుగా నుపయోగపడును—ఇదియే యెట్లు ముఖ్యమయినది అను విషయ మీ క్రిందను వివరింపఁబడుచున్నది.

శ్లో॥ బోధోऽన్య సాధ నేభ్య,స్సాక్షా న్మోక్షైకసాధనమ్ ।
పాకస్య వహ్నివత్ జ్ఞానం, వినామోక్షో న సిద్ధ్యతి ॥

కం॥ పెఱసాధనముల కన్నను ।
నెఱుకయె సాక్షాత్ప్రముఖ మమృతసంపదఁజే ।
కుఱుపఁగ నది యబ్బునె మతిఁ ।
దొఱఁగిన, శిఖిలేకవంట దుర్ఘటముగదా ॥ 2

టీక. పెఱ సాధనముల కన్నను, అమృతసంపదన్ = మోక్షము అను సంపద, చేకుఱుపంగన్ = కల్గించుటకు, ఎఱుకయె = జ్ఞానమె, సాక్షాత్ప్రముఖము = తెలిసినట్లుగా ముఖ్యమయినది. మతిన్ = ఆ జ్ఞానమున, తొఱఁగినన్ =

ాడిచినచో, అది = (ఆ మోక్షము), అబ్బునే = కల్గునా ?
శిఖి = అగ్ని, లేక, వంట = పాకము, దుర్ఘటము గదా ! -
కష్టసాధ్యముగదా !

తా. మోక్షసంపాదనమునకు యోగములు మొదల
యిన వెన్నియో మార్గంబు లున్నయవి. వాని యన్నిటిలోను
జ్ఞానంబే మిక్కిలి సులువుగా మోక్షంబును గల్గించునది.
పాకము గావించుటకు భాండాదులయిన యితరసాధనంబు
లున్నను అగ్నియే చాల ముఖ్యమయిన సాధనంబు. అది
లేనిచో పాకంబెట్లు కష్టసాధ్యంబో అట్లే జ్ఞానంబు లేక మోక్ష
ధనము దుష్కరంబు.

(శ్లోకములో "పాకస్యవహ్నివత్" అని యుండుటం
జేసి యుపమానాలంకారముగానున్నది. అయ్యది పద్యము
నందు దృష్టాంతాలంకారముగా మార్పఁబడినది.)

అవతారిక. యజ్ఞయాగాది శ్రుతిస్మృతిచోదితకర్మ
ములచే స్వర్గాది ఫలముగల్గి అజ్ఞానమునశించుచుండఁగా
ఆత్మజ్ఞానముతో నే మవసరమన్నచో కర్మజ్ఞానంబుల కభేదం
బగుటంజేసి యజ్ఞానహరణంబునకు జ్ఞానావసరము చెప్పఁ
బడుచున్నది.

శ్లో॥ అవిరోధితయా కర్మ, నా విద్యాం వినివర్తయేత్ ।
విద్యాఽవిద్యాం నిహన్త్యేవ, తేజస్తిమిరసంఘవత్ ॥

కం॥ అవిరోధమగుట గర్మము ।
లవసాదము సేయనోప వజ్ఞానంబుల్ ।
రవిరుచి తిమిరంబును బలె ।
నవగతి నిహతంబొనర్చు నజ్ఞత నెల్లన్ ॥

టీక. కర్మనగాలు యాగములు మొదలయిన రూపములు గల క్రియలు, అవిరోధము+అగుటర్ అజ్ఞానమునకు విరోధము నయినది కాకపోవుటంజేసి, అజ్ఞానంబుర్ (ను), అవసాదము సేయర్ = నశింపఁజేయుటకు, ఓఁపవు = శక్తిగలవికావు. సూర్యరశ్మి, తిమిరంబును బలె = చీఁకటిని బలె, అజ్ఞతనెల్లర్ అజ్ఞానంబునంతయును, అవగతి=జ్ఞానము, నిహతంబొనర్చుర్= నశించినదానినిగాఁ జేయును.

తా. అజ్ఞానము ప్రకృతి లోకము ప్రకృతినుండి యేర్పడినది కర్మములు లోకమునందిమిడియున్నది. జన్యజనక భావంబునంజేసి కర్మంబులకును అజ్ఞానంబునకును భేదముండదు గదా? కాఁబట్టి కర్మవల్ల నజ్ఞానబు నశింపదు. జ్ఞానంబు స్వయంజ్యోతిస్స్వరూపంబయినది. కాఁబట్టిసూర్యరశ్మి చీఁకటిం బాఁపిన వితంబున జ్ఞానం బజ్ఞానఁబుం బోఁగొట్టఁగలదు. ఇందు ఉపమానాలం. కారము ఉపయోగింపఁబడినది.

అవతారిక. ఆత్మ యొక్కొక్క శరీరంబునందును భిన్నుండుగా నుండును గదా! అతం డెట్లొక్కండగును ?

శ్లో॥ అవిచ్ఛిన్న ఇవాజ్ఞానా [illegible], న్నాశే సతి కేవలః ।
స్వయంప్రకాశతే [illegible]త్మా, మేఘాపాయేఽంశుమా నివ ॥

కం॥ పరమాత్ముఁడు భిన్నుండగు ।
కరణి నవిద్యావరణునఁ నృపను: నదియుర్ ।
దెరలిన నీరదనిర్గత ।
తరణిక్రియర్ వెలుఁగు దనకుఁ దానెక్కటియై

టీక. అవిద్యాభరముᶜ = అజ్ఞానముయొక్క మోఁత వలన, పరమాత్ముఁడు, భిన్నుఁడు = వేఱయినవాఁడు, అగు కరణిᶜ = అయినరీతిని, కన్పడుᶜ (ను), అదియుᶜ = ఆయ జ్ఞానంబు, తెరలిᶜ = చెదరినచో, నీరదనిర్గత తరణిక్రియᶜ = మేఘంబులనుండి వెల్వడిన సూర్యునివలె, తనరుᶜ, తాను, ఎక్కటియై = ఒక్కఁడే యయినవాఁడై, వెలుఁగుᶜ = ప్రకాశించును.

తా. అనేకంబులయిన శరీరంబులయొక్క యధ్యాసంబునంజేసి యాత్మభిన్నంబుగాఁ గన్పట్టుచున్నవి. ఆ శరీరంబులజ్ఞానంబున నేర్పడ్డవి. ఆయజ్ఞానంబు తొలఁగింపఁబడినచో వివేదనంబునంజేసి ఆత్మయొక్కఁడుగానే - ఏ రీతిగా మేఘావరణంబు తొలంగినచో సూర్యుండు ప్రకాశించునో ఆ రీతిగానే = ప్రకాశింపఁగలఁడు. (ఉపమానాలంకారము).

అవతారిక. ఆత్మయొక్కండే యనుచున్నారు. ఆత్మను తెలిసికొనుటకుఁగాను జ్ఞానంబను సాధనంబొకటియుపయోగింపఁబడుచున్నదిగదా ? అప్పుడు ఆయాత్మయును ఈ తెల్వియును వెరసి రెండువస్తువులు కాలేదా ? దానంజేసి ఆత్మకద్వితీయత్వంబుగల్గుట యెట్లు ? అన్నప్పుడు.

శ్లో॥ అజ్ఞానకలుషం జీవం, జ్ఞానాభ్యాసాద్వినిర్మలమ్॥
కృత్వా జ్ఞానం స్వయం నశ్యే, జ్జలం కతక రేణువత్ ॥

కం॥ తనుఁగూర్చిన యభ్యసన ।
మ్మునఁ జిత్తజ్ఞాన మలినపురుషునిఁజొక్కం ।
బొనరిచి నీళులమక్క ।
ల్లనష్టు దొలఁచెడు నిందుగ క్రియలయమగు దానుᶜ ॥

టీక. నీళులఁ = జలములయందలి, మక్కు ఎల్లను = మయిలనంతయును, తొలఁచెడు = పోఁగొట్టునట్టి. ఇందుగు క్రియఁ = చిల్లగింజరీతిగా, చిత్తు = జ్ఞానము, అజ్ఞానమలిన పురుషునిఁ = అజ్ఞానంబునంజేసి కలఁకఁజెందిన మనుజునిని, తనుఁగూర్చిన = ఆత్మనుగూర్చిన, అభ్యాసనంబునఁ = అభ్యాసంబునందు, చొక్కంబొనరిచి = చొక్కునట్లు చేసి, తానును (అందు = అనఁగా ఆయాత్మయందు), లయము అగును = కలసిపోవును, తాదాత్మ్యంబును జెందును.

తెల్వి లేమింజేసి యేర్పడిన యహంకారము మమకారము మొదలయిన వానిచేత జీవునికి కర్తృత్వము అను భోక్తృత్వంబు మొదలయిన యభిమానంబు లుండును. జ్ఞానంబు అభ్యాసంబునఁజేసి జీవునియందుఁ గల యజ్ఞానంబును (ఏరీతిగాఁ జిల్లగింజ గంధము (అరుగఁదీసినది) వండు, నీటిని తేఁటపఱచి తానును ఆ నీటిలోఁ గలిసిపోవునో ఆరీతిగానే) పోఁగొట్టి పరిశుద్ధుంజేసి తానును అందే కలియును.

అవతారిక. ప్రత్యక్షంబుగా నందఱిచేతను చేయఁబడుచున్న యీసంసారంబు నసత్తని యెట్లనుటకు వీలగును. అనునట్టి ప్రశ్నకు శ్రీమదాచార్యులవారు కల యను దృష్టాంతంబు జూపి యీ సంసారంబుయొక్క యసద్భావంబుఁ దెలియబఱచుచున్నారు.

శ్లో. సంసార స్స్వప్నతుల్యోహి, రాగ ద్వేషాదిసంకులః ।
స్వకాలే సత్యవద్భాతి, ప్రబోధేఽసత్యవద్భవేత్ ॥

కం. పగవలపులు మున్నగునవి ।
బుగులుకొనఁగ సంసృతి గల పోల్పననిజమై ।

యగపడుఁ దా నెగడుతఱిని ।

నగు నన్నృతం బది ప్రబోధ మందిన పిదపన్ ॥ 6

టీక. కలపొల్పునన్ = స్వప్నరీతిగా, పగవలపులు = విరోధము రాగము మున్నగునవి, బుగులుకొనఁగా=సందడింపఁగా, సంసృతి = సంసారము, తాను, నెగడుతఱిని = జరుగు సమయంబునందు, నిజమై = నిక్కంబయినట్లు, అగపడున్ (ను), ప్రబోధము = మేలఁకువను (జ్ఞానమును), అందిన పిదపన్ = పిమ్మటఁ, అది = ఆ సంసారము, అనృతంబు = అసత్యము, (అగును)

తా. ఏ రీతిగా కల నిద్రావస్థయందు తాను మిక్కిలియబద్ధంబయిన దయినప్పటికిని నిజంబయినదాని పోల్కినే కానవచ్చి యా నిద్రనుండి మేలఁకువ కల్గిన పిమ్మటను మిక్కిలి అబద్ధంబయినట్లు తెలియఁబడుచున్నదో ఆరీతిగానే తనకుఁ గారణంబయిన యజ్ఞానావస్థయం దుండువఱకును సంసారము నిజంబయినదిగానే తోఁచును. కాని జ్ఞానం బేర్పడిన పిమ్మట నయ్యది యసత్యంబగును, (ఉపమానాలంకారము.)

అవతారిక. "జగన్మిథ్యా" యనుటకు మఱి యొక యుదాహరణంబు:—

శ్లో॥ తావత్సత్యం జగద్భాతి, శుక్తికా రజతంతథా ।
యావ న్నజ్ఞాయతే బ్రహ్మ, సర్వాధిష్ఠానమద్వయమ్ ॥

క॥ ఏవఱ కఖిలాలంబక ।
కేవల పరమాత్మ బుద్ధిఁ గీల్కొనఁబడఁడో ।
యావఱకు జగము శుక్తిని ।
దైవాఱెడు వెండిపోలెఁ దనరు నిజంబై ॥ 7

టీక. ఏవఱకుఁ = ఎందాఁకను, అఖిల+ఆలంబకే = సమస్తంబునకు ఆధారభూతుండయిన, కేవలపరమాత్మ = ఒక్కండయిన పరమాత్మునందు, బుద్ధిః = బుద్ధియందు, కీల్కొనఁబడఁడో = తగుల్కొనఁ జేయఁబడఁడో, ఆవఱకుఁ = అందాఁకను, శుక్తిని = ముత్యపుఁ జిప్పయందు, దైవాతేడు = ఉండునట్టి, వెండివ్రాలెఁ = వెండి (యను భ్రాంతి) వలె, జగము = లోకము, నిజంబై తనరుఁ = కనబడును.

తా. ముత్తెపుఁజిప్ప ముత్తెపుఁజిప్ప యని తెలియునంతవఱకును దాని యందు వెండియను భ్రాంతి యుండును గదా ? ఆ రీతిగానే సమస్త ప్రపంచంబునకు గారణంబును ఏకంబును అయిన బ్రహ్మంబు తెలియఁబడ నంతవఱకును అందాఁకను ఈ లోకంబు సత్యంబయినదిగానే తోఁచుచుండును.

అవతారిక. మనకుం గానవచ్చునట్టి యీ ప్రపంచంబంతయును పరమాత్మునియందే సృష్టిస్థితి వినాశంబుల నొందునని శ్రీవారు సెలవిచ్చుచున్నారు.

శ్లో॥ సచ్చిదాత్మన్యనుస్యూతే, నిత్యేవిష్ణౌప్రకల్పితాః ।
వ్యక్తయో వివిధా స్సర్వా, హాటకే కటకాదివత్ ॥

క॥ స్థిరముననుస్యూత మఖిల ।
భరితము సచ్చిన్మయమగు బ్రహ్మంబునఁ గూ ।
ర్తురు వివిధత్వంబును బం ।
గరునం గటకాద్యనేక కల్పనము క్రియఁ ॥ (8)

టీక. స్థిరమును = శాశ్వతంబయినదియును, అనుస్యూతము = అన్నిటను నుండునదియును, అఖిలభరితముఁ =

అన్నింటను నిండుకొని యుండునదియును, సత్ + చిత్ + మయము+అగు=సచ్చిదానందస్వరూపం బయినదియును నయిన బ్రహ్మంబునన్ = పరమాత్మయందు. బంగరువునన్ = బంగారమునందు, కటక+ఆది+అనేకకల్పనము క్రియన్=కడియంబులు మున్నగు ననేకంబుల నేర్పాటుచేయురీతిగా, వివిధత్వంబును= అనేకవిధంబులు అను భావంబును, కూర్తురు=కల్పింతురు.

తా. శాశ్వతంబును సచ్చిదానందస్వరూపంబును సర్వవ్యాపకంబునునై యున్న పరమాత్మయందు స్థావరజంగమంబులు మనుష్యులు జంతువులు దేవతలు మొదలయిన యనేకవిధంబులయిన స్వరూపంబులు ఒక్కటేయయి బంగారమందు హార కేయూర కటకాద్యాభరణంబులు అనేకవిధంబు లయినవి కల్పింపఁబడినట్లు కల్పింపఁబడినవి. అయినను ఏరీతిగా ఆ కల్పింపఁబడిన కడియములు మొదలయిన యాభరణంబు లా బంగారు కన్న "సువర్ణమేకం బహుభూషణాని" అను నీతి ప్రకారము వేఱుకావో ఆరీతిగానే - పరమాత్మయందేర్పాటుగావింపఁబడిన యీలోకంబు లన్నియును పరమాత్మ కన్నను వేఱయినవి గావు. (ఉపమానాలంకారము.)

అవతారిక. ఈకానవచ్చు లోకంబంతయును బ్రహ్మంబునం దవిద్య గావించినకల్పనంబే యని శ్రీమదాచార్యుల వారు సెలవిచ్చుచున్నారు.

శ్లో॥ ఉపాదానేఽఖిలాధారే, జగన్తి పరమేశ్వరే ।
సర్గస్థితిలయాన్ యాన్తి, బుద్బుదానీవ వారిణి ॥

క॥ ఆదరు వంతకును మఱి యు ।
పాదానమునై తలిర్చు బ్రహ్మంబునసం ।

బూదిత బుద్బుదముల క్రియఁ ।

ప్రాదుర్భావస్థితి లయ వశమగు జగముల్ ॥ 9

టీక. అంతకును, ఆదరువు = ఆధారంబును, మఱి = అంతేకాక, ఉపాదానంబును = కారణంబును, ఐ, తలిర్చు = ఒప్పునట్టి, బ్రహ్మంబునన్ = పరమాత్మునియందు, అంబు+ఉదిత = నీటియందుఁ బుట్టిన, బుద్బుదములక్రియన్ = బుడగలరీతిగా, జగముల్ = లోకంబులు, ప్రాదుర్భావస్థితి లయ వశము + అగున్ = సృష్టి స్థితి లయములకు లోబడుటయగును.

తా. ఏరీతిగా జలంబునందుఁ బొడమిన బుడగలు నీటిలోనేపుట్టి అందే పెరిగి యందే వినాశంబును జెందునో ఆరీతిగా అన్నింటికిని గారణంబును అన్నింటికిని ఆధారభూతుండును అయిన పరమాత్మునియందు సమస్తంబయిన (అనఁగా కోటులకొలఁది బ్రహ్మాండంబులు) లోకంబులు పుట్టుట పెరుగుట గిట్టుట యేర్పడును. ఇయ్యవస్థలే చెందిన నీటిబుడగలు నీటికన్న వేఱు కానట్లు ఈలోకంబులు బరమాత్మునికన్నను వేఱు కాఁజాలవు. (ఉపమానాలంకారము.)

అవతారిక. పయిని యభిప్రాయంబే గగనోదాహరణంబుచేఁ దెల్పఁబడుచున్నది.

శ్లో॥ యథాకాశో హృషీకేశో, నానోపాధి గతో విభుః ।

తద్భేదాద్భిన్నవద్భాతి, తన్నాశే కేవలోభవేత్ ॥

క॥ పలుతెగల యుపాధుల నది ।

విలీలనెనయుచు విభుండు విషయేశుఁడు దా ।

నలభేదములను వేఱగుఁ ।

బలిరుచుఁ గేవలుఁడయి యవి దలఁగినయంతన్ । 10

టీక. విషయేశుఁడు = హృషీక + ఈశుఁడు = ఇంద్రియాదుల కధీశ్వరుఁడు. (ఈయర్థములోనే విషయేశశబ్దంబు పయోగింపఁబడినది,) (అయిన,) విభుః = ప్రభువు = పరమాత్ముండు, పలుతెగల = అనేకవిధంబులయిన, ఉపాధులన = శరీరంబులయందు, దివిలీలన్ = ఆకాశమురీతిని, ఎనయుచున్ = పొందుచు, అల భేదములను=ఆశరీరంబుల యొక్క భేదంబులంజేసి, వేఱగున్ = ప్రత్యేకరీతిగాఁ గన్పట్టును, అవి = ఆశరీరంబులు, తలఁగినయంతన్ = పోయిన పిదపను. కేవలుఁడు × అయి = ఒక్కఁడేయయి, తలిరుచున్ = ప్రకాశించును. (ఉపమానా లంకారము.)

తా. ఆకాశంబొకటై యయినప్పటికిని మఠముఘటము మొదలయిన భిన్నోపాధులంజేసి అనేక విధంబులుగా గనుపడుచున్నది. ఆయుపాధులు లయమొందినచో అఖండాకాశమేయగును. అలాగుననే మనస్సు మొదలయిన సమస్తేంద్రియంబులను నియమించువాఁడును సర్వవ్యాపియును అయిన పరమాత్ముఁడు మాయాకల్పితానేకవిధశరీరములలోఁ ప్రతిబింబించి నప్పుడనేక జీవులుగాఁగనుపట్టును. బ్రహ్మైక్యముందెల్విచేత మాయాకల్పిత దేహాలయంబేర్పడినప్పుడు పరమాత్ముఁ డఖండుఁడుగాఁ గనుపించును.

అవతారిక. ఎన్నో శరీరంబులలోను జాతులలోను తేర్పఁబడిన పరమాత్ముండు శాశ్వతంబుగా స్వేచ్ఛగలవాఁడనుట కేరీతిగా వీలగునో అచార్యుల వారుసెలవిచ్చుచున్నారు.

శ్లో॥ నానోపాధివశాదేవ, జాతి నామాశ్రమాదయః ।
ఆత్మన్యారోపి తాస్తోయే, రసవర్ణాది భేదవత్ ॥

క॥ అభిధానా శ్రమజాతి ।
ప్రభృతులు బ్రహ్మమున మోపఁబడువివిధోపా ।
ద్యభివశుఁ డగుటన వర్ణర ।
సభేదములు నీట మోపు చాడ్పునఁ దలఁపన్ ॥ 11.

టీక:—తలఁపన్ = ఆలోచింపఁగా అతఁడు = పరమా త్ముఁడు), వివిధ + ఉపాధి + అభివశుఁడు = అనేకవిధంబు లయిన శరీరంబులను జెందినవాఁడు, అగుటన = అగుటం జేసియే, బ్రహ్మమునన్ = (ఆ) పరమాత్మునియందు, అభి ధాన + ఆశ్రమ = జాతి ప్రభృతులు = పేరులు ఆశ్రమ ములు జాతులు మొదలయినవి, వర్ణరసభేదములు = వన్నెలు రసములు అను భేదంబులు, నీటన్ = నీటియందు, మోఁపు చాడ్పునన్ = మోఁపఁబడురీతిగా, మోఁపఁబడున్ = ఆరో పింపఁబడును.

తా. రుచియును వన్నెయును లేని నీటియందు రుచు లును వన్నెలునుగల వస్తువులయొక్క కలయికం జేసి రుచు లును రంగులును పర్పడిన ఆరసవర్ణంబుల యారోపణంబా నీటికిగల్గినట్లు పరమాత్ముండు నానా విధంబులయిన శరీరం బులం జెందుటంజేసి పేరులను ఆశ్రమంబులను జాతులను జెందినట్లారోపింపఁబడును. ఇదంతయు నజ్ఞానంబుచేత నేర్ప రుపఁబడిన దగునుకాని నిత్యాది సత్యంబుకాదు.

అవతారిక. ఆత్మకు మూఁడు శరీరంబులున్నట్లు అజ్ఞా నంబుచేతఁ గల్పింపఁబడినదని చెప్పఁబడు చున్నది.

* శ్లో॥ పంచీకృత మహాభూత, సంభవం కర్మసంచితమ్ ।
శరీరంసుఖదుఃఖానాం, భోగాయతన ముచ్యతే ॥

కం॥ పంచమహా భూతక్రమ ।
పంచీకరణోద్భవంబు బహుకర్మఘటా ।
సంచితమగుదేహముంగీ ।
మంచుఁబలుకఁబడు సుఖంబు నార్తియుఁ గుడువన్ ॥ 12

టీక. పంచమహా భూత = అయిదు మహా భూతంబులయిన పృథివ్యప్తే జోవా య్వాకాశంబులను క్రమ=వరుసగా ఒక్కొక్కదానిని, పంచీకరణ = అయిదు విధములుగా చేయుటనుండి, ఉద్భవంబు = పుట్టినది, బహుకర్మ ఘటాసంచితము + అగు = అనేకకర్మంబుల సమూహంబుల జేర్పు గలదియగు (ఆ గామిసంచిత ప్రారబ్ధ కర్మంబులచేత నేర్పాటు చేయఁబడినది యయిన), దేహంబు, సుఖంబును, ఆర్తియున్ =దుఃఖంబును, కుడువన్ = అనుభవించుటకు. గీము + అంచున్ = అని, పలుకఁబడును = చెప్పఁబడుచున్నది.

తా. కర్మంబులకు అద్భుతంబయిన శక్తియున్నది. దానంజేసి యీశరీరంబు పంచమహా భూతంబులయిన పృథివ్యప్తేజోవాయ్వాకా శంబుల యొక్క పరస్పరంబుల కలయికలంజేసి యేర్పడిన మంచిచెడ్డలను జరగించు చోటుగానుండునట్టి యింటింబలె సుఖదుఃఖంబులను జెందుస్థలంబుగానొప్పెడిని.

---

* (పంచీకరణ వివరణము గ్రంథాంతంబునఁ జేర్పఁబడినది.)

శ్లో॥ పంచప్రాణమనో బుద్ధి, దశేన్ద్రియసమన్వితమ్ ।
అపఞ్చీకృత భూతోత్థం, సూక్ష్మాంగ భోగసాధనమ్ ॥

క॥ మానసధిషణాపంచ ।
ప్రాణేంద్రియదశకయుత మపంచీకృతభూ ।
తానీకసముత్పన్నం ।
బౌనల్పాంగముగుడుపునకగుసాధనముగ్ ॥ 13

టీక. మానస = (నిశ్చయములేని) మనస్సు, ధిషణా = (నిశ్చయముకలది) బుద్ధి, పంచప్రాణ = ప్రాణాపానవ్యానోదానసమానము లయిదిటితోనొప్ప ప్రాణమను (ఊపిరి,) ఇంద్రియదశక = జ్ఞానేంద్రియములు త్వక్చక్షు రాదులును కర్మేంద్రియము వాక్పాణ్యాదులును పది, (ఈయన్నిటితో) యుతము = కూడినది, అపంచీకృత = పంచీకరణము చేయఁబడని భూతముల యొక్క సమూహముచేత, సముత్పన్నాం = ఏర్పడినది, బౌ = అయిన, అల్ప + అంగము = సూక్ష్మంబయిన శరీరము, కుడుపునకుగ్ = సుఖదుఃఖానుభవంబునకు, సాధనము అగును.

తా. ఆత్మంతో లేనట్టి సుఖమును దుఃఖమును ఉన్నవాని వలెనే కనుపఱచుటకుఁగాను పంచప్రాణ పంచజ్ఞానేంద్రియ పంచ కర్మేంద్రియములతోను మనో బుద్ధులతోడను జేరియుండు సూక్ష్మదేహంబు సుఖ దుఃఖంబులను భవించును.

అవతారిక. స్థూలసూక్ష్మదేహంబులు రెంటికిని ఆధారంబయిన కారణదేహము.

శ్లో॥ అనాద్యవిద్యానిర్వాచ్యా, కారణోపాధి రుచ్యతే ।
ఉపాధిత్రితయాదన్య, మాత్మానమవధారయేత్ ॥

క॥ నుడులకుఁ జొప్పడనిది మొద ।
లుడిగినది యవిద్య కారణోపాధి యనం ।
గడలుకొను మూఁడుపాధుల ।
కెడయగునది బ్రహ్మ మనుచు నెన్నంగఁదగున్ ॥ 14

టీక. నుడులకున్ = మాటలతో జెప్పుటకు, చొప్పడనిది = వీల్గానిది, మొదలు + ఉడిగినది = ఆదిలేనిది, (అయిన) అవిద్య = మాయ, కారణ + ఉపాధి = స్థూల సూక్ష్మంబులకుఁగారణంబయిన యుపాధి, అనన్ = అనునట్లుగా, కడలుకొనున్=ఏర్పడును. ఈమూఁడు (స్థూలసూక్ష్మ కారణములు అనెడి) ఉపాధులకు. ఎడయగునది = దవ్వయినది, బ్రహ్మము = పరమాత్మ, అనుచు = అని, ఎన్నఁగఁదగున్ = చెప్పనగును.

తా. పూలలోని పరిమళము అగ్నిలోని తేజోదాహకత్వములు మొదలయిన గుణములు ఆవస్తువులన్నియును వానికంటెఁ బ్రత్యేకంబయిన వనియును జెప్పుటకునేరీతిగా వీలులేదో ఆరీతిగానే మాయారూపంబయిన అవిద్య యుపాధియును చిన్మాత్రరూపంబయిన యాత్మకన్నను బ్రత్యేకంబగుననియును కాదనియును వచించుటకు వీలులేదు. కాఁబట్టి దానినివివరించి చెప్పుటకు వీలులేదని వచియించినపిమ్మటను ఉపాధిరూపంబులుగా నున్న స్థూలసూక్ష్మ కారణదేహంబులకన్నను తాను ప్రత్యేకమగునట్లు ఆత్మనెఱుంగవలయును.

అవతారిక. అయిదు కోశములలో నుండు ఆత్మకు పరిశుద్ధియును ముక్తియును ఒప్పు రీతి దృష్టాంతీకరింపఁ బడుచున్నది.

శ్లో॥ పఞ్చకోశాదియోగేన, తత్తన్మయఇవస్థితః ।
శుద్ధాత్మా నీలవస్త్రాది, యోగేనస్ఫటికో యథా ॥

క॥ పరిశుభ్రాత్ముఁడు కోశము ।
లరపది మొదలయిన వెనసి యాయారూపుల్ ।
వొరసినటు వెలుఁగు నీలాం ।
బరాదిసంగతిని బొల్చుస్ఫటికముమాడ్కిన్ ॥ 15

టీక. నీల + అంబర + ఆదిసంగతిని = నల్లవస్త్రము మొదలయిన వానియొక్క (అనగా ఇంకను ఎట్టినివస్త్రము ఆఁకువచ్చేని వస్త్రము మొదలయిన రంగులబట్టల యొక్క) చేరికవలన, వొల్చు = ఒప్పునట్టి, స్ఫటికము (యొక్క) మాడ్కిన్ = రీతిగా, పరిశుభ్ర = ఆత్ముఁడు = పరిశుద్ధంబయిన యాత్మ (పరమాత్మ కోశములు అరపది = అయిదు కోశములు (అన్నమయము, ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయము, ఆనందమయము అనునవి) మొదలయినవి = మొదలయిన వానిని (షడూర్మలు = షట్ + ఊర్ములు = అనఁగా = ఆకలిదప్పి దుఃఖము మోహము ముసలితనము చావుఅనునవి) ఎనసి = చెంది, ఆయారూపుల్ (లు), పొరసినటు = చెందినట్లు, వెలుఁగున్ = ప్రకాశించును (ఉపమానాలంకారము.)

అవతారిక. ముముక్షువులు ఆత్మ దేనితోను సంబంధము లేనిది అని తెలిసి కొనుపాంటె ఈదిగువ దెల్పఁబడియెడిని.

శ్లో॥ వపుస్తుషాదిభిఃకోశై, ర్యుక్తంయుక్త్యవఘాతతః ।
ఆత్మానమన్తరం శుద్ధం వివిచ్యాత్తండులంయథా ॥

క॥ కేవలుని నంతరాత్మునిఁ ।
బావనుఁ దుషతండుల పరిభాగముక్రియఁగో ।
శావృతదేహము నకుతే ।
హైవిన్ననువునవొనర్చియరయంగఁదగుక్ ॥ 16

టీక. తుషతండుల పరిభాగము క్రియక్ = పొట్టును బియ్యమును వేఱుచేసినరీతిగా, కోశ + ఆ వృత దేహము నకుక్ = అన్నమయము మొదలయిన కోశంబులకు, కేవలునిక్ = ఎక్కటియును, పవనుక్ = పరిశుద్ధుఁడును, అయిన అంతరాత్మని, విన్ననువునక్ = మంచినేర్పుతో, వేఱై యొనర్చి = వేఱగునట్లుగా, అరయంగఁదగుక్ = పరిశీలింప వలయును.

తా. మనుష్యులు వడ్లనుండి బియ్యమును చెందుట పాంటెను దంచుటంజేసి దాని తవుడుపొట్టు మొదలగు దానిని దానినుండి ప్రత్యేకపఱచి కైకొనురీతిగానే పంచకోశంబుల వలెఁగనుపట్టునట్టి యాత్మను శ్రవణంబు మననంబు నిదిధ్యాసము అనువానిచేతఁ బరిశీలనగావించి పేరులును రూపంబులునుగల్గిన యీ యుపాధు లన్నియును మిథ్యయును అసత్యంబును అగునుగాఁబట్టి వీనికన్నఁ బరుండును సచ్చిదానంద

స్వరూపుండును శుద్ధుండును అయినయాత్మ తానుగా నెఱుంగవలయును. (ఉపమానాలంకారము.)

అవతారిక. ఆత్మ సర్వత్ర వ్యాపించు వాఁడయినచో నెందులకుఁగనుపడ డన్నందులకుఁ సమాధానంబు:—

శ్లో॥ సదాసర్వగతోఽప్యాత్మా, న సర్వత్రావభావతే ।
బుద్ధావేవావభాసేత, స్వచ్ఛేషు ప్రతిబింబవత్ ॥

కం॥ అనయము సర్వగతుండ ।
య్యునునాత్ముం డెటఁ బ్రకాశ మొందఁడుమఱి బు ।
ద్ధినిమాత్రఁ దేజరిల్లును ।
వినిర్మలపదార్థఫలిత బింబములీలన్ ॥ 17

టీ. ఆత్ముండు = ఆత్మ, అనయము = ఎల్లప్పుడును, సర్వగతుండు + అయ్యును = అంతటను నుండు వాఁడయినప్పటికిని, ఎటన్ = ఎక్కడెక్కడను, ప్రకాశ మొందఁడు, మఱి = కాని, వినిర్మల పదార్థఫలిత బింబములీలన్ = దోసంగులేని పరిశుభ్రమయిన అద్దమునీరు మొదలయిన వస్తువునందుఁ బ్రతిఫలించిన ప్రతిబింబమువలె, బుద్ధినిమాత్ర = బుద్ధిలోమాత్రము, తేజరిల్లును.

తా. ఆకసము సర్వత్ర వ్యాప్తంబయ్యును రూపము లేనిది. అయినను అయ్యాదినీరు అద్దము మొదలయిన నిర్మల వస్తువులయందుఁ బ్రతి ఫలించెడిని. ఆరీతిగా సర్వదా వ్యాపించియుండు పరమాత్ముండు రూపములేని వాఁడయినను రాగద్వేషములు మొదలయిన మయిలలేని బుద్ధికిఁ దేటగాఁగాన వచ్చును.

(ఉపమానాలంకారము.)

అవతారిక. శరీరంబునందుండునట్టి యాత్మకు ఔదాసీన్యం బెట్లు కల్గునన్నపుడు రాజపురుషోదాహరణంబుతో దానికి సమాధానము వచియించుచున్నారు.

శ్లో॥ దేహేంద్రియ మనోబుద్ధి, ప్రకృతిభ్యో విలక్షణమ్ ।
తద్వృత్తిసాక్షిణం విద్యా, దాత్మానం రాజవత్సదా ॥

కం॥ తనుకరణ మనశ్చేతన ।
లనెడు ప్రకృతి వర్గమునకు నన్యుఁడుఁ దద్వ ।
ర్తనముల ద్రష్టయు నగు నా ।
త్మని రాజనిభుం డని తలఁపోయఁగవలయున్ ॥ 18

టీక. తను=శరీరము, కరణ=ఇంద్రియములు 10- జ్ఞానేంద్రియములు కర్మేంద్రియములు, మనః + చేతనలు - మనస్సును బుద్ధియును, అనెడు ప్రకృతివర్గమునకు, అన్యుఁడు = పరుఁడును, తద్వర్తనముల = ఆపనులయొక్క, ద్రష్టయున్ = సంబంధము లేనివాఁడై చూచువాఁడగు, ఆత్మనిన్=పరమాత్మనిని, రాజనిభుండు=రాజుతో సమానుఁడు, అని, తలపోయఁగ వలయున్ = తలంపవలయును.

తా. రాజు నానతింజేసి సేవకులు తమతమ నియుక్తకార్యంబులను గావించుచుండునప్పుడా రాజు వారికార్యంబులకు సంబంధింపక చూచుచుండు రీతిగా శరీరము ఇంద్రియంబులు మనస్సు మొదలయినవి ఆయాత్మయొక్క సాన్నిధ్యంబునం

జేసి వ్యాప్తిం జెందుచుండినను ఆయాత్మ వానితో సంబంధంబుం జెందక సాక్షియై కాంచుచుండును.

(ఉపమాలంకారము.)

అవతారిక. కాని ఆత్మకు ఎప్పుడును ఇంద్రియంబుల యొక్క వ్యాపారం బుండినట్లే తోఁచెడిని. అట్టి యాత్మకు వికారంబు లేదనుట కెట్లు వీలగునను ప్రశ్నకు జగద్గురువుల వారు సమాధానంబు వచియించుచున్నారు.

శ్లో॥ వ్యాపృతే ష్వింద్రియేష్వాత్మా, వ్యాపారీవా వివేకినామ్ ।
దృశ్యతేఽభ్రేషు ధావత్సు,ధావన్నివ యథాశశీ ॥

కం॥ అవివేకు లింద్రియచయం
బవఘళమగుచుండ నాత్మ వ్యాపారి యటం ।
చు విలోకింతురు మొయిలు ప ।
రువిడఁగ శశి పాఱు నంచు రూపించు రహిన్ ॥ 19

టీక. ఇంద్రియచయంబు = కనులు ముక్కు మొదలయిన యింద్రియంబులు, అవఘళమగుచుండఁగన్ = వ్యాపృతింజెందుచుండఁగా, అవివేకులు=ఎఱుకలేనివారు, మొయిలు= మేఘము, పరుగిడఁగన్ = పరుగెత్తఁగా, శశి = చంద్రుఁడు. పాఱును, అంచున్=అని, రూపించు రహిన్ = నిర్ణయించు రీతిగా, ఆత్మన్=ఆత్మను, వ్యాపారి = వ్యాపృతి గల వాఁడు, అఁటంచున్ = అని, విలోకింతురు = తలంతురు.

తా. చంద్రుని కడ్డంబుగా మేఘంబు లాకసంబునఁ బాఱునప్పుడు చంద్రుఁడు పరుగెత్తుచున్నాఁడని తలఁపఁ బడి

నట్లు ఎఱుక లెని వారికి ఆత్మతోఁ జేరిన 'శరీరము ఇంద్రియంబులు మొదలయిన యుపాధులు తమ వ్యాపృతుల నాత్మయందుఁ గనుపడునట్లు చేయుటం జేసి, యెఱుక లేని వా రా సత్యంబు గాంచేక యాత్మకు వ్యాపారంబున్నట్లు తలంతురు.

(ఉపమానాలంకారము.)

అవతారిక. దేహంబును ఇంద్రియంబులును మనస్సును బుద్ధియును ఆత్మవలెనే యెందుకుఁ గనుపట్టుచున్నవను ననుమానమునకు సమాధానము.

శ్లో॥ ఆత్మచైతన్య మాశ్రిత్య, దేహేంద్రియ మనోధియః ।
స్వకీయార్థేషు వర్తంతే, సూర్యాలోకం యథా జనాః ॥

క॥ తనుచిన్మానస విషయము
లను వర్తించును దమతమ యర్థంబులనా ।
త్మనిచైతన్యము ప్రాపున ।
జనులిన చైతన్యమహిమఁ జరియించు క్రియన్ ॥ 20

టీక. జనులు, ఇన చైతన్యమహిమన్ = సూర్యకాంతి యొక్క మహిమం జేసి, తమతమ, అర్థంబులన్ = విషయంబులయందు, చరియించుక్రియన్ = ప్రవర్తించునట్లు, తను ... విషయములు - తను = శరీరము, చిత్ = బుద్ధి, మానస = మనస్సు, (అను వానియొక్క) విషయములు, ఆత్మని (యొక్క), చైతన్యము (యొక్క), ప్రాపునన్ = పొందికవలనను, అనువర్తించును = పోలును.

తా. సూర్యకాంతివలన జనులేరీతిగాఁ జైతన్యమునొందుదురో ఆరీతిగానే దేహము ఇంద్రియములు మనస్సు బుద్ధి ఆత్మతేజంబునంజేసియే తెల్వి నందునుగాని జడంబులయిన యాదేహేంద్రియంబులు మొదలయినవానికిఁ దెల్వి లేదు.

(ఈ శ్లోకమునకే వ ఱియొక పద్యము)

క॥ జనులెటు రవిరశ్మి నటుల్ ।
మన ఇంద్రియతనుమతులుఁ దనర్చుల్ బరమా ।
త్మని చైతన్యపు టాదరు ।
వును గొనియుఁ దమతమ విషయపుంజమునందుల్ ॥ 21

టీక. జనులు, రవిరశ్మిన్ = సూర్యప్రకాశమును, ఎటు = ఎట్లో, అటుల్ = అట్లు, మనః+ఇంద్రియ తను మతులుల్ = మనుస్సును ఇంద్రియములును దేహమును బుద్ధియును, పరమాత్మని చైతన్యమును, ఆదరువును (గా), కొనియు, తమ తమ, విషయపుంజమునందుల్ = విషయముల సమూహము నందు, తనర్చుల్ = ప్రవర్తించును. (ఉపమానాలంకారము).

(షరా:—ఈపద్యముకర్త-దోమా వేంకటస్వామిగుప్త.)

అవతారిక. నేను జననంబొంది బాల్యాద్యవస్థలనుభవించుచు దాని నెఱుంగుచున్నానుగదా. ఈవికారంబుల నన్నింటిని జెందుచున్న యాత్మనిర్వికారుం డని చెప్ప వీలగునా యనఁగా శ్రీవా రందులకు సమాధానం బవు నని సెలవిచ్చుచున్నారు.

శ్లో॥ దేహేంద్రియగుణా న్కర్మాణ్యమలే సచ్చిదాత్మని ।
అధ్యస్యన్త్యవివేకేన, గగనే నీలతాదివత్ ॥

కం॥ కాయేంద్రియ గుణకర్మని ।
కాయము లెఱుఁగమిని మోపఁగాఁబడు విమలం ।
బై యెసఁగు సచ్చిదాత్మను ।
జాయలు నైల్యాదు లాకసమ్మునఁబోలెన్ ॥ 22

టీక. - ఆకసమ్మునన్ = ఆకాశంబునందు, నైల్య + ఆదులు = నలుపు మొదలయినవగు, చాయలుపోలెన్ = వన్నెలవలె, ఎఱుఁగమిని = తెలియక పోవుటచేత, కాయ + ఇంద్రియ గుణకర్మనికాయములు = దేహమును, కనులు ముక్కు మొదలయిన యింద్రియంబులును సత్త్వాదిగుణంబులును సుకర్మదుష్కర్మలును అనువానియొక్క సమూహములు, విమలంబై = దోసంగులేనిదై, ఎసఁగు = ప్రకాశించునట్టి, సత్ + చిత్ + ఆత్మను = సచ్చిన్మయంబయిన పరమాత్మయందు, మోఁపఁగాఁ బడున్ = ఆరోపింపఁబడును.

తా. రూపంబుగాని అంగంబులుగాని లేని యాకసంబునందుఁ బిల్లవాండ్రు నీలత్వము మొదలయిన వన్నెలను ఆరోపించు రీతిగానే సచ్చిదానంద స్వరూపుండయిన పరమాత్మునియందుఁగూడ దేహంబు మొదలయిన సమస్తోపాధులును వానియొక్క వ్యాపారంబులును జ్ఞానంబులేని కారణంబునంజేసి కనుపడుచున్నవే కాని నిజముగా విచారించిన యెడల ఆకసంబునందు రూపంబుగాని వన్నెగాని లేనట్లు

ఆత్మయందుఁగూడ వ్యాపారంబులు వ్యాళక్కి యని మోక్ష పేక్షకునికిఁ దెలియవలసి యుండును.

అవతారిక. నేను చేయువాఁడను అనుభవించువాఁడను అను అనుభవము ఆత్మయం దెల్లప్పుడు కనుపడుచుండఁగా ఆ కర్తృత్వంబును భోక్తృత్వంబును ఆత్మకు లేనేలే వని యే రీతిగాఁ జెప్పుటకు వీలగును అను ననుమానంబునకు- అయ్యవి యన్నియును ఆత్మయందుఁ గల్పితంబు లని శ్రీ జగద్గురువుల వారు సెలవిచ్చుచున్నారు.

శ్లో॥ అజ్ఞానాన్మానసోపాధేః, కర్తృత్వాదీని చాత్మని ।
కల్ప్యన్తేఽమ్బుగతే చంద్రే, చలనాదియథాంభసః ॥

కం॥ మతి లేమి నాత్మ నారో ।
పితమగు మన మను నుపాధి విరచించు క్రియా ।
తతి జల చాపల్యముఁ ద ।
ద్గతమగు శశిబింబమందుఁ గల్పించురహిన్ ॥ 23

టీక. జలచాపల్యము = నీటియొక్క కదలిక, తద్గతమగు = దానియందుండు (ప్రతిఫలించు) నట్టి శశిబింబమందున్ = చంద్రునియొక్క రూపమునందు, కల్పించురహిన్ = ఆరోపించురీతిగా, మనము = మనస్సు, అను, ఉపాధి, విరచించు = చేయునట్టి, క్రియాతతి = కర్మముల సమూహము, మతిలేమిన్ = తెలివిలేకుండుటంజేసి, ఆత్మన్ = ఆత్మయందు, ఆరోపితము అగున్ = ఆరోపింపఁబడును.

తా. నీరు కదలినచో ఆనీటియందుఁ ఫలించిన చంద్రునియొక్క బింబమునకుఁగూడ ఆకదలిక కనుపడునట్లే తెల్విలేని కారణంబునం జేసి (నాఁకుఁ దెలియదు అను వ్యవహారంబునం జేసి నిశ్చయము గావింపఁబడిన తెల్విలేమి యనునట్టి) మనస్సు అనెడి నుపాధిచేత చేయుటయును అనుభవించుటయును నను నవి యాత్మ కారోపింపఁబడి యొడిని. అంతేకాని నిక్కంబుగా విచారించిన యెడల కదలిక నీటికే కలదు కాని చంద్రునికి లేనట్లుగాఅత్మయందుఁ గూడ మనస్సుయొక్క కర్తృత్వ భోక్తృత్వంబులు లేవని తెల్లంబు.

అవతారిక. రాగము కోరిక సుఖము దుఃఖము మొదలయినవి ఆత్మయొక్క ధర్మంబులని వచియించునట్టి తార్కికమతంబును జ్ఞానానుభవంబునం జేసి యొప్పుఁగొనరా దని వచియింపఁబడియొడిని,

శ్లో॥ రాగేచ్ఛా సుఖదుఃఖాది, బుద్ధౌ సత్యాం ప్రవర్తతే ।
సుషుప్తౌ నాస్తి తన్నాశే, తస్మాద్బుద్ధేస్తు నాత్మనః ॥

కం॥ ఎలమియు వగపును రాగే ।
చ్ఛలు బుద్ధి వెలుఁగ మెలఁగుచు స్వాపోద్ధతి బు ।
ద్ధి లయించుడుఁ దాముసు లయ ।
ము లగుట నవి బుద్ధి ధర్మములుగ నెసంగున్ ॥ 24

టీక. బుద్ధి, వెలుగన్ = ఉండినప్పుడు (జాగ్రత్స్వప్నావస్థలయందు), ఎలమియున్ = సంతోసమును, వగపును = దుఃఖమును, రాగ + ఇచ్ఛలును = రాగమును కోరికయును

(మొదలయినవి అధ్యాహార్యము), మెలఁగుచుఁ = ఉండుచు, స్వాప + ఉద్ధతిఁ = నిద్రయొక్క నిండుతనమునందు = సుషుప్తియందు, బుద్ధి, లయించుడుఁ = లీనమయినప్పుడు, తాము‌ను లయము, అగుటను = అగుటచేత, అవి, బుద్ధి (యొక్క), ధర్మములుగఁ, ఎసంగుఁ = ఒప్పును.

తా. బుద్ధి పనిచేసినప్పుడే అనఁగా జాగ్రత్స్వప్నావస్థలయందే రాగము కోరిక సుఖము దుఃఖము మొదలయినవి (ఆ బుద్ధియను కారణమునం జేసి) ఆత్మయందుఁ బ్రవర్తించును. కాని బుద్ధిలయమొందిన సుషుప్త్యవస్థయందు ఆ రాగము మొదలయినవి ఆత్మయందుఁ బ్రవర్తింపవు కనుక అవి బుద్ధియొక్క ధర్మములే కాని ఆత్మయొక్క ధర్మములు కావని తెలియవలయును.

అవతారిక. అట్లయినచో ఆత్మయొక్క కలరూపే మున్నందుకు సమాధానము.

శ్లో॥ ప్రకాశోఽర్కస్య తోయస్య, శైత్యమగ్నేర్యథోష్ణతా।
స్వభావస్సచ్చిదానంద, నిత్యనిర్మలతాఽత్మనః ॥

కం॥ శైత్యముతోయంబులకా।
దిత్యునికి వెలుంగు శుచికిఁ దిగ్మము భంగిన్।
సత్యజ్ఞానానందత।
నిత్యపవిత్రత విభునికి నిజమై తనరున్ ॥ 25

టీక. తోయంబులకు = నీళ్లకు, శైత్యము = చల్లఁదనమును, ఆదిత్యునికిన్ = సూర్యునికి, వెలుంగున్ = వెలుతు

రును, శుచికిన్ = అగ్నికి. తిగ్మము = వేఁడిమియును, (అగు) భంగిన్ = రీతిగా, విభునికిన్ = ప్రభునికి = ఆత్మకు, సత్యజ్ఞానానందత = సచ్చిదానంద స్వభావమును, నిత్యపవిత్రత = ఎడ తెగకయుండుట పరిశుద్ధత, నిజము + ఐ తగున్ = స్వభావమగును.

తా. సూర్యునికి తేజస్సును నీటికిఁ చల్లఁదనమును అగ్నికి వేఁడిమియును స్వభావంబు లె ట్లగునో ఆరీతిగానే సచ్చిదానందత్వమును ఎడ తెగకయుండుటయును పవిత్రతయును ఆత్మకుఁ గలరూపని తెలిసికోఁదగును.

అవతారిక. ఆత్మ నిర్వికారము లేనిదయినప్పుడు నే నెఱుఁగుదునని యన వీలగునా? అన్నందుకు సమాధానము.

శ్లో॥ ఆత్మనస్సచ్చిదంశశ్చ, బుద్ధేర్వృత్తిరితిద్వయమ్ ।
సంయోజ్య చావివేకేన జానామీతి ప్రవర్తతే ॥

కం॥ అక్షరుని సచ్చిదంశముఁ ।
ప్రేక్షావ్యాపారమునను నీరెండుఁదనూ ।
లక్షితుఁడు పొసఁగఁగూర్చుచు ।
వీక్షించెద నేనని యవివేకత మెలఁగున్ ॥ 26

టీక. అక్షరుని = (చెడుటలేనివాఁడు) ఆత్మయొక్క, సత్ + చిత్ + అంశమున్ = సత్తుచిత్తుల యంశమును, ప్రేక్షా వ్యాపారము = చూపు (బుద్ధియొక్క) ప్రవర్తనమును (అను), ఈ రెండున్ (ను), తనూలక్షితుఁడు = దేహముచే గుఱుతింపఁబడినవాఁడు (తెల్వి లేనివాఁడు), పొసఁగఁ = చేరునట్లు

కూర్చుచుఁ = కలుపుచు, నేను, వీక్షించెదను = చూచెదను అని = అనునట్టి, అవివేకతఁ = తెల్వితేమితో, మెలఁగుఁ = ఒప్పును.

తా. జీవుఁడు ఆత్మయొక్క ప్రతిబింబము. దానిని దానికి అంతఃకరణరూపమయిన బుద్ధిప్రవర్తనను కలుపుకొని యవివేకియయిన వాఁడు నేను ఎఱుఁగుచున్నాను అని వ్యవహరించుచున్నాఁడు. కాని నిజముగా ఆలోచించినచో తాను తనను దప్ప నితరంబు నెఱుంగ వీలు లేఁదు. పయినిధర్మము ఆత్మకు సంపూర్ణనిద్రావస్థలయందు లేనందున ఆత్మ నిర్వికారుఁడు అని తెలియఁబడవలయును.

అవతారిక. పయిని అభిప్రాయంబె ధృఢపఱుపఁబడియెడిని.

శ్లో॥ ఆత్మనో విక్రియా నాస్తి, బుద్ధేర్బోధో న జాత్వపి।
జీవస్సర్వ మలం జ్ఞాత్వా, కర్తా ద్రష్టేతి ముహ్యతి॥

కం॥ అనఘాత్మను విక్రియ ప్ర।
జ్ఞను బోధము లేని వయ్యు సర్వముఁ దన్నై।
కనుఁగొని జీవుఁడు నే ద్ర।
ష్టను గర్త నటంచు మోహ సంకలితుఁ డగుఁ॥ 27

టీక. అనఘ + ఆత్మను = దోసము లేని ఆత్మయందు, విక్రియ = వికారమును, ప్రజ్ఞను = బుద్ధియందు, బోధముఁ = జ్ఞానమును, లేనివి అయ్యుఁ = అయినప్పటికిని, జీవుఁడు, సర్వమును, తన్నుఁ + ఐ = తానుగా, కనుఁగొని =

తలఁచి, నేను, ద్రష్టను = చూచువాఁడను, కర్తను = చేయువాఁడను, అనుచున్ = అని, మోహసంకలితుఁడు + అగున్ = తెలివిలేమితోఁ గూడినవాఁడు అగును.

తా. ఆత్మకు వికారం బనునదియును బుద్ధికి తెల్వియనునదియును లేకపోయినప్పటికిని ఆత్మయును నంతఃకరణంబును జేరుకొని యొకటిగాఁ గనుపడు జీవుఁడుగా నేర్పడినందున నేను చేయువాఁడను నేను చూచువాఁడను అను భ్రాంతిం జెందు చున్నాఁడేకాని నిజముగా విచారించిన యెడల ఈ చేయుట చూచుట అను ధర్మము లా యాత్మకు లేవని తెలిసికొన వలసినది.

అవతారిక. ఆత్మ తనకుఁదానే యితర ధర్మముల నారోపించుకొని సుఖదుఃఖానుభవముఁ జెందునట్లు చెప్పఁబడు చున్నది.

శ్లో॥ రజ్జు సర్పవదాత్మానం, జీవం జ్ఞాత్వా భయంవహేత్ ।
నాహంజీవః పరాత్మేతి, జ్ఞాతశ్చేన్నిర్భయోభవేత్ ॥

కం॥ త్రాడు భుజగమ్మని జడియు ।
పోడిమి జీవుండనిపరమున్ భ్రమియుటచే ।
నోడు నరుఁడు జీవుండే ।
వ్వాఁడగునే నాత్ముఁడ నన భయముక్తుఁడగున్ ॥ 28

టీక. నరుడు, త్రాఁడు. భుజగమ్ము = పాము, అని, జడియు పోడిమిన్ = భయముచెందురీతిగా, పరమున్ = పరమాత్మనిని, జీవుండు, అని, భ్రమియుటచేన్ = భ్రమియిం

చుటంచేసి, ఓకును = తలఁకును, జీవుండు, ఎవ్వాడు + అగునుగి ఏను = నేను, ఆత్ముండను, అనఁ = అనిన యెడల, భయముక్తుఁడు = భయముచేత విడువఁబడిన వాఁడు, అగుఁ (ను).

తా. చీఁకటిలో సోఁకిన త్రాడు త్రాడని తెలియమిం జేసి దానియందు పాము భ్రాంతి యుదయించి భయమును వణఁకును గల్గునట్లు చేసిన రీతిగా, నిద్రావస్థలో పరిపూర్ణాఖండానందరూపుఁడయిన యాత్మను జీవుండు అని తలంచినందున యతండు సుఖదుఃఖముల ననుభవించునట్లును తోఁచేఁబడుచున్నది. కాని అటుపిమ్మట సత్సాంగత్యాదులవలనను (వెలుతురు గల్గినప్పుడు త్రాడునందు తనకు ముందుండిన పాము భ్రాంతిపోయినట్లుగానే) జ్ఞానముకల్గి ఆత్మయందు జీవుండు అను భావము పోయి తాను పరమాత్ముండ నని యెఱుంగఁబడును.

అవతారిక. కడుంగడు దగ్గఱగా నుండు నట్టిబుద్ధి చిత్తము మనస్సు మొదలయిన యింద్రియములచేత ఆత్మ యెందులకు నెఱుంగఁబడఁడు అను ననుమానంబునకు సోదాహరణంబుగాఁ బ్రత్యుత్తరంబు వచియింపఁబడుచున్నది.

శ్లో॥ ఆత్మావభాసయత్యేకో, బుద్ధ్యాదీ నీంద్రియాణ్యపి ।
దీపోఘటాదివత్స్వాత్మా, జడైస్తైర్నావభాస్యతే ॥

కం॥ పరమాత్ముండు కేవలుఁడై ।
కరణప్రజ్ఞాదికముల ఘటమును దీపం ।

బు రహిని దనుకంజేయును ।
స్వరుచినిదచ చేతనములఁ బడయఁ డొకప్డు ॥ 29

టీక. పరమాత్ముఁడు. కేవలుడు + ఐ = పరుఁడై, ఘటమును = కుండను. దీపంబును, (మొదలయినవానిని) వలె, కరణ ప్రజ్ఞా + ఆదికములన్ = అంతఃకరణము బుద్ధి అహంకారము మనస్సు మొదలయినవానిని, రహిని = బాగుగా, తనుకంజేయును = కనుపడునట్లు చేయును, తత్ + అచేతనములన్ = ఆ తెల్విలేని వస్తువులచేత, ఒక + అప్డున్ = ఒక సమయంబునందయినను, స్వరుచిని = తన తేజస్సును, పడయండు = చెందఁడు.

తా. చీఁకటిలోనుండు కుండ మొదలయిన వస్తువులు దీపముచేతఁ దెలియఁ బడును, కాని యవి దీపంబును దెల్పఁ జాలవు, ఆరీతిగా మనస్సు బుద్ధిమొదలయినవానిని ఆత్మ తెల్పుచున్నది. కాని యీజడం బులయిన యింద్రియాదు లాత్మను దెల్పఁజాలవు.

(ఉపమానాలంకారము.)

అవతారిక. ఆత్మ యహంకారము మొదలయిన వాని చేతఁ దెలియఁబడనప్పటికిని జ్ఞానము మఱియొకవస్తువు చేతఁ దెలియఁబడుచున్నది. అను ననుమానంబునకు ఆత్మ స్వరూపంబునకన్న మఱియొక్క జ్ఞానాంతరం బుండ దని సోదాహరణముగాఁ దెల్పుచున్నారు.

శ్లో॥ స్వబోధేనాన్యదీపేచ్ఛా, బోధరూపతయాత్మనః।
నదీపస్యాన్యదీపేచ్ఛా, యథాస్వాత్మప్రకాశనే॥

కం. దీపంబుఁజూడ నొండొక।
దీపముఁదేరఁగడఁగు పగిదియకాదే చి।
ద్రూపుండగు పరమాత్ముని।
దోఁపింపఁగ నన్యబుద్ధితోఁ బనియెల్లన్॥ 30

టీక. చిత్+రూపుండు = జ్ఞానస్వరూపుఁడు అగు, పరమాత్మునిని, తోఁపింపఁగన్ = కనుపడునట్లు చేయుటకు అన్యబుద్ధితోన్ = మఱియొక్కటియయినబుద్ధితో, పని ఎల్లన్ = అంతయును, దీపమును, చూడన్ = చూచుటకు, మఱియొకదీపమున్ (ను), తేరన్ = తెచ్చుటకు, కడఁగు = ప్రయత్నించు, పగిదియకాదే = రీతియేకదా?

తా. దీపమును దెల్పుటకు మఱియొక్కదీప మనవసరము; ఆ రీతిగానే సమస్తమును దెల్పునట్టి యాత్మను దెల్పుటకు మఱియొక్క జ్ఞాన మవసరముకాదు. అని తెలిసికొనవలయును.

(ఉపమానాలంకారము.)

అవతారిక. బుద్ధి మొదలయినవి ఆత్మను తెలిసికొనలేనియెడల దానిని తెలిసికొనుట కేది యుపాయం బను ననుమానంబునకు సమాధానరూపమయిన యుపాయంబు శ్రీజగద్గురువులవారు సెలవిచ్చుచున్నారు.

శ్లో॥ నిషిధ్య నిఖిలోపాధీన్, నేతి నేతీతివాక్యతః ।
విద్యాదైక్యం మహావాక్యై, ర్జీవాత్మ పరమాత్మనోః ॥

కం॥ కాదిది గాదిది యనియెడు ।
వేదార్థసరణి నుపాధివిసరము నెల్లం ।
బోఁదెగడుచు జీవాత్ముల ।
తాదాత్మ్యం బెఱుఁగఁదగు నుదారతరోక్తిన్ ॥ 31

టీక. ఇది కాదు, ఇది కాదు, అని యనియెడు, వేద + అర్థసరణిని = వేదాభిప్రాయముయొక్క పద్ధతితో, ఉపాధి విసరము నెల్లన్ = ఉపాధులయొక్క సమూహము నంతయును (కొంచెమెఱుంగుట చాలమెఱుంగుట మొదలయిన రీతులుగా నుండు నుపాధులు అన్నిటిని), పోఁదెగడుచున్ = విడిచి వేయుచు, ఉదారతర + ఉక్తిన్=మహావాక్యము చొప్పునను, జీవ + ఆత్మల = జీవునియొక్కయును ఆత్మయొక్కయును, తాదాత్మ్యంబును, ఎఱుఁగఁదగును.

తా. ఎన్నో ఱాలలో నొక రత్నంబున్న సమయంబునం దురత్నపరీక్షకుఁడు సామాన్యమయిన ఱాలు రత్నములు కావని విడనాడు రీతిగానే పేర్లు రూపములు మొదలయిన యుపాధులన్నియును బరమాత్మ కాదని వేదంబునందు నిషిద్ధము చెప్పఁబడిన తెలంగున నెఱింగి జీవాత్మకును బరమాత్మకును భేదము వ్యవహారమునందే కాని సుషుప్తిలోనుండు అఖండానందరూపాత్మక పరమార్థమూలో ఆ భేదము లేదు అని మహావాక్యస్వరూపంబునం దెలిసికొవలయును.

అవతారిక. జడంబులుగా నుండునట్టి యుపాధులను త్రోసివేయనిచో ఆత్మ తెలియఁబడదు. త్రాటియందు పాము అను భావము కల్గినప్పుడా భావము అసత్యమని తెలిసి వారింపఁబడనియెడల అయ్యది త్రాడు అని తెలిసికొనుటకు వీలు లేదు. అనువిషయము తెల్పఁబడుచున్నది.

శ్లో॥ అవిద్యకం శరీరాది, దృశ్యంబుద్బుదవత్ క్షరం ।
ఏతద్విలక్షణం విద్యా, దహం బ్రహ్మేతినిర్మలమ్ ॥

క॥ తిలకింపఁదగు శరీరా ।
దులవిద్యాత్మకములగుటఁ ద్రుంగుడువడు బు ।
గ్గలభంగిని దద్భిన్నా ।
మలచిన్మయుఁ డేన యంచు మదినెఱుఁగఁ జనున్ ॥ 32

టీక. తిలకింపఁదగు = చూచుటకు వీలుగానుండు, శరీర + ఆదులు = దేహము మొదలయినవి (సమస్తములయిన యుపాధులు). అవిద్యా + ఆత్మకములు = అజ్ఞానముచేత నేర్పాటు చేయఁబడినవి అగుటన్ = కాఁబట్టి, బుగ్గలభంగిని = నీటిబుగ్గలవలె, త్రుంగుడువడున్ = వినాశమునొందును, తత్ + భిన్న = వానికన్న వేఱయినట్టి, అమల = దోసంగు లేని (జర, మరణము, క్షుత్తు, పిపాస, మొదలయిన మాలిన్యములు లేనిదగు), చిత్ + మయుఁడు = జ్ఞానస్వరూపుఁడు, (బ్రహ్మము) ఏన = నేనే, అంచున్ = అని, మదిన్ = మనస్సునందు, ఎఱుఁగఁ జనున్ = తెలిసికొనవలయును.

తా. అజ్ఞానముచేత నేర్పాటు గావింపఁబడిన శరీరము మొదలయిన యుపాధులు నీటిబుగ్గలవలె వినాశమునొందును. దానంజేసి వానికన్న ప్రత్యేకముగాను, జరా మరణ క్షుత్పిపాసా మోహ శోకంబు లనియెడి షడూర్ములచేత మలినపఱుపఁబడకయును ఉండు పరమాత్ముఁడను నేనేయని తెలిసికోవలయును.

అవతారిక. "పంచకోశాది" శ్లో॥ మొ॥ "అవిద్యాకం శరీరాది "శ్లో॥ వఱకుఁగలయవి యుపరోక్ష సాక్షాత్కృతిం గల్గించు శ్రవణపద్ధతి—ఈపయిని 5 శ్లోకములు మననవిధానము.

శ్లో॥ దేహాన్యత్వాన్న మే జన్మ, జరాకార్శ్యలయాదయః ।
శబ్దాది విషయస్సంగో, నిరింద్రియతయా నచ ॥

కం. తనువులకు విలక్షణుఁడను ।
నను జన్మజరాకృశత్వ నాశాదులు లోఁ ।
గొనవు హృషీకవిహీనతఁ ।
బెనఁగవు శబ్దాదివిషయ బృందములెల్లన్ ॥ 33

టీక. తనువులకు = శరీరములకు, విలక్షణుఁడను = ప్రత్యేకమయిన వాఁడను (అయిన), ననున్, జన్మ = పుట్టువు, జరా = ముసలితనము, కృశత్వ = చిక్కిపోవుట నాశ + ఆదులు పాడయిపోవుట మొదలయినవి (అస్తే - జాయతే - వర్ధతే - పరిణమతే - అపక్షీయతే - వినశ్యతి-

అనునవి షడ్భావ వికారములు), లోఁగొనవు = లోపఱుపవు (చెందవు). హృషీకవిహీనతన్ + ఇంద్రియములు లేమిం జేసి, శబ్ద + ఆదివిషయబృంనములు + ఎల్లన్ = శబ్దను మొదల యినఁ (శబ్దము స్పర్శము రూపము రసము గంధము అనునట్టి) విషయముల యొక్క సమూహములన్నియును, (నన్ను) పొనఁగవు = చుట్టుకొనవు (చెందవు).

తా. నేను స్థూల సూక్ష్మకారణ శరీరంబులకుఁ బరుఁడను. కాఁబట్టి నాకు జరామరణములు చిక్కిపోవుట వినాశము చెందుట మొదలయిన వికారములు లేవు. అంతియకాక నాకు ఇంద్రియములు లేవు కనుక శబ్ద స్పర్శ రూప రస గంధములను విషయంబులతో సంబంధంబును నాకు లేదు.

అవతారిక. మనస్సు లేని ఆత్మకు సుఖదుఃఖము లెక్కడివని తీర్మానము.

శ్లో॥ అమనస్త్వాన్న మే దుఃఖ, రాగద్వేషభయాదయః ।
అప్రాణోహ్య మనా శ్శుభ్ర, ఇత్యాదిశ్రుతిశాసనాత్ ॥

కం. ప్రాణము చిత్తము కలుషము ।
లోనగునవి లేని నిర్మలుండను శ్రుతి వా ।
క్యానుసరణి లేవు మనో ।
హీనుఁడను నాకువగపు నిచ్చయు వెఱపున్ ॥ 34

టీక. శ్రుతివాక్య + అనుసరణిన్ = వేదవాక్యాను సారముగా, ప్రాణము(ను) చిత్తము = మనస్సు(ను), కలు

షము = దొసఁగు(ను), లోనగునవి, లేని, నిర్మలుండను (ఆరీతిగా) మనః + హీనుఁడను = మనస్సులేని వాఁడను (అయిన), నాకు, పగవుల్ = చింతయును, ఇచ్ఛయుల్ = కోర్కియును, వెఱపుల్ = భయమును, లేవు.

తా. వేదప్రమాణానుసారముగా ఆత్మకు (సుషుప్తి యందు) మనస్సు ప్రాణము దొసఁగు మొదలయినవి లేవు. మనస్సులేని యట్టినాకు రాగము ద్వేషము భయము మొదల యినవి లేవు. అట్టి యాత్ముఁడనయిన నేను నిర్మలుండను, పరి పూర్ణుండను, నిత్యానంద స్వరూపుండను.

అవతారిక. గురుకృపంజేసి తెలిసికొన్న యభిప్రా యము శ్రీ వారు 3 శ్లోకములతో దెల్పుచున్నారు.

శ్లో॥ నిర్గుణో నిష్క్రియో నిత్యో, నిర్వికల్పో నిరంజనః ।
నిర్వికారో నిరాకారో నిత్యముక్తోఽస్మినిర్మలః ॥

క.॥ స్థిరతరుఁడ నిత్యముక్తుఁడఁ ।
గరణగుణవిహీన నిర్వికల్పుండ వికా ।
రరహితుఁడ నిరంజనుఁడను ।
బరమపవిత్రుండ రూప వర్జితుఁడఁ దగన్ ॥ 35

టీక. (నేను), స్థిరతరుఁడన్=ఎప్పుడును ఉండువాఁడును నిత్యముక్తుఁడన్ = ఎప్పుడును విడివడి యుండువాఁడను, గుణ హీనుఁడను = సత్వాదిగుణములు లేనివాఁడను, నిర్వికల్పుం డను = అంతులేని వాఁడను, వికారరహితుఁడను = వికా రము లేనివాఁడను, నిరంజనుఁడను = మయిల లేనివాఁడను,

పరమ పవిత్రుండ(నే) = మిక్కిలి నిర్మలుండను, రూప వర్జితుఁడన్ (ను) = రూపము నొందని వాఁడను.

అవతారిక. పయిని కారణంబులతో నిశ్చయింపఁబడిన యాత్మయొక్క కలరూపింకను నెట్లట్లుండుననుటకు సమాధానము.

శ్లో॥ అహ మాకాశవ త్సర్వం, బహిరంతర్గతోఽచ్యుతః ।
సదా సర్వసమ స్సిద్ధో, నిస్సంగో నిర్మలోఽచలః ॥

కం॥ వ్యోమమువలె బహిరంత ।
ర్యామి నగుచు నంతటను నెరసిమెఱయు ననూ ।
నామలమూర్తిని సాంగ ।
త్యాము క్తుఁడ నచపలుండ నఖిలసముండన్ ॥ 36

టీక. (నేను), వ్యోమమువలెన్ = ఆకాశమువలె, బహిః + అంతః + యామిని = బయటనులోపలను వ్యాపించువాఁడను, అగుచున్ = అయి, అంతటను, నెరయన్ = కలియునట్లుగా, మెఱయు = ప్రకాశించునట్టి, అనూన = హెచ్చయిన, అమలమూర్తిని = నిర్దోష స్వరూపుఁడను, సాంగత్య + ఆముక్తుఁడన్ = రాగద్వేషాది లోకసంగతినుండి విడువఁబడినవాఁడను, అచపలుండన్ = కదలనివాఁడను, అఖిల సముండన్ = అన్నింటను సమానత్వముగల వాఁడను.

అవతారిక. మఱియు ఆవిషయమే దృఢపఱుపఁబడుచున్నది.

శ్లో॥ నిత్య శుద్ధవిముక్తైక, మఖండానంద మద్వయమ్ ।
సత్యం జ్ఞానమనంతం య, త్పరం బ్రహ్మాహమేవతత్ ॥

క॥ ధ్రువుడు యదృచ్ఛుఁ డనంతుఁడు ।
వివిక్తుఁ డవ్యయుఁడు హర్ష విజ్ఞానమయుం ।
డవికలుఁడును సత్యుండును ।
నవునేఁ డయ్యాత్ముఁ డేనయై విలసింతున్ ॥ 37

టీక. ధ్రువుఁడు = ఎల్లప్పుడును నుండువాఁడును, యదృచ్ఛుఁడు = ముక్తిస్వరూపుఁడును, అనంతుఁడు = అంతు లేని వాఁడును, వివిక్తుఁడు = ఒంటరియును,/ అవ్యయుఁడు = ప్రతిలేనివాఁడును. హర్షవిజ్ఞానమయుఁడు ఆనందము యొక్కయును విజ్ఞానము యొక్కయును రూపయినవాఁడును, అవికలుఁడు = వైకల్యము (చెడుట) లేని వాఁడును, నిత్యుడు = దిక్కులు కాలము మొదలయినవానిచే అనవచ్ఛిన్నుండును, ఏఁడు = ఎవడు, అవున్ = అగునో, ఆ, ఆత్ముఁడు = పరమాత్ముఁడను, ఏనయై = నేనెయై, విలసింతున్ = ప్రకాశింతును.

తా. ఎట్టిసంబంధమును దేనితోను జెందక, కామ క్రోధలోభ మోహ మదమాత్సర్యములు అను అరిషడ్వర్గము లేక, అఖండాభేదానందస్వరూపంబు గల్గినదియై, ఒంటరి యయినదై పంచభూతంబుల యునికిం జెందనిదియై, సత్యంబై అనఁగా దిక్కులు కాలము మొదలయినవాని వలన నెట్టి మార్పును జెందనిదియై, యెల్లప్పుడు నుండునదై, సర్వ సమంబై, సర్వాంతర్యామియై, పుణ్యంబుం బాపంబును లేనిదై పరిశుద్ధంబయినదై, సత్త్వాదిగుణంబులు లేనిదై, కోరుటయును విరోధపడుటయును లేనిదై, స్థూలసూక్ష్మకారణ శరీరంబుల

ఖం బరంబయినదై, అవస్థాత్రయంబునందు నాశంబు నొందక సాక్షిరూపంబుగా నుండునట్టిదియును అయిన పరబ్రహ్మం బును నేనె యనివేదవాక్యంబులచేత జెప్పఁబడిన దానిని మన నంబు గావింపవలసినది.

అవతారిక. పయినఁ జెప్పినరీతిని మననంబు చాలకాల ముగావించినచో మోక్షము నొందవచ్చు నని నిదిధ్యాసముఖ మున శ్రీవారు వచియించుచున్నారు.

శ్లో॥ ఏవం నిరంతర కృతా, బ్రహ్మైవాస్మీతి వాసనా ।
పారత్యవిద్యావిక్షేపాన్, రోగా నివ రసాయనమ్ ॥

కం॥ ఏను బరమాత్ముఁ డనసెడి ।
మానని తాత్పర్య మహిమ మట్టువఱచు న ।
జ్ఞానజ విక్షేపమును రు ।
జానీకంబును దొలంచు నౌషధముక్రియన్ ॥ 38

టీక. ఏను, పరమాత్ముఁడను, అనెడి. మానని, తాత్పర్యమహిమ=అభిప్రాయముయొక్క గొప్పతనము, అజ్ఞానజ విక్షేపము = తెల్విలేమివలనఁగల్గు విసరును, రుజా + అనీ కంబును = రోగముల యొక్క. సమూహంబును, తొలంచు = పోఁగొట్టునట్టి, ఔషధము క్రియన్ = మందువలె, మట్టు వఱచున్ = వినాశము నొందించును.

తా. మందు తినుటవల్ల రోగంబులు నశించిన తెఱం గున, ఎల్లప్పుడును పరమాత్ముఁడను నేను - కాని అంత

కన్న నితరుండనుకాను అను నభ్యాసంబు గావించుటం జేసి కల్గిన సద్వాసన అజ్ఞానవిక్షేపమును సంపూర్ణంబుగా నశియింపఁ జేయుచున్నది అని మిక్కిలి గట్టిగా విశ్వసింపవలయును.

(ఉపమానాలంకారము.)

అవతారిక. పయిని అర్థమును మననము గావించుటకు, గొన్ని పద్ధతులు.

శ్లో॥ వివిక్త దేశఆసీనో, విరాగో విజితేంద్రియః ।
భావయే దేకమాత్మానం, తమనన్త మనన్యధీః ॥

కం॥ విజనస్థలోపవిష్టుఁడు ।
విజితేంద్రియ సంచయుండు వీతేచ్ఛుఁడునై ।
భజియింపఁదగు నమేయుని ।
నిజాన్య శూన్యుఁ బరమాత్ము నిశ్చలబుద్ధిన్ ॥ 39

టీక. విజనస్థల + ఉపవిష్టుఁడున్ = జనులులేనిస్థలము నందుఁ గూర్చున్న వాడును, విజిత + ఇంద్రియ సంచయుఁడున్ = జయింపఁబడిన యింద్రియములయొక్క సమూహంబుఁగలవాడును, వీత + ఇచ్ఛుండున్ = విడువఁబడిన కోర్కులు గలవాఁడును, ఐ, అమేయునిన్ = కొలత చెప్పుటకు వీలుఁగానివాఁడును, నిజ + అన్యశూన్యున్ = తనకన్న నితరములేనివాఁడును, అయిన పరమాత్మునిని, (తానుగా ఆపరమాత్మ నేనెయని), నిశ్చలబుద్ధిన్ = చలనము లేని బుద్ధితో, భజయింపఁదగును = భావింపవలయును.

తా. జనులయొక్క సందడిలేనిస్థలంబునందుఁ గూర్చుండి ఆశలను విడనాడి యింద్రియంబులను జయించి మనస్సును జిక్కఁబట్టి పరమాత్ముఁడను నేనె యను భావంబుతోఁ ధ్యానింప వలయును.

అవతారిక. భేదరూప ప్రపంచ జాగ్రదవస్థలో ఆత్మైకత్వభావన యేరీతిని? అనుననుమానంబునకు సమాధానంబు శ్రీ వారిచే వచియింపఁబడుచున్నది.

శ్లో॥ ఆత్మన్యే వాఖిలం దృశ్యం, ప్రవిలాప్య ధియాసుధీః ।
భావయే దేకమాత్మానం, నిర్మలాకాశవత్సదా ॥

కం॥ అవలోక్యం బైనసకల ।
భువనంబుల నుజ్జ్వలమతి బుధుఁ డాత్మనియం ।
దు విలయ మొనర్చి కేవలుఁ ।
బ్రవిమలగగనమును బోలె భావింపఁ జనున్ ॥ 40

టీక. అవలోక్యంబు + అయిన = చూడఁదగిన, సకల భువనంబులును = సమస్తలోకంబులును ఉజ్జ్వలమతిన్ = (కామక్రోధములు లేక) వెలుంగు బుద్ధితో, బుధుఁడు = తెల్విగలవాఁడు, ఆత్మనియందు = పరమాత్మయందు (తన యందు), విలయము + ఒనర్చి = లయంబొందించి, కేవలున్ (తనను), ప్రవిమలగగనమునుబోలెన్=దొసఁగులేని యాకసంబును బలె, భావింపఁజేనును.

తా. ఏరీతిగా మానవునికి నిద్రావస్థయందుఁ బ్రపంచం బగుపడదో ఆరీతిగా తెల్విగలవాడు ఈ పేర్లు రూపములుగల

సమస్తంబయిన ప్రపంచంబును కలఁకలేని బుద్ధితో నాత్మ యందు లయింపఁజేసికొని యెల్లప్పుడును నిర్మలంబయిన యాకసంబుం బలెఁ బరమాత్మునిని దననుగాఁ దలంప వలయును.

అవతారిక. పేర్లు రూపులు జాతులు క్రియలు మొదలయిన రూపములతోనుండు సమస్తజగత్తునంతయును అజ్ఞానమునం జేసి కల్గఁజేయఁబడినందున తల్లోకమంతయును నసత్యం బని త్రోసి రాజుగావించి,

శ్లో॥ రూపవర్ణాదికం సర్వం, విహాయ పరమార్థవిత్ ।
పరిపూర్ణచి దానంద, స్వరూపేణావతిష్ఠతే ॥

కం॥ సారార్థవేదివర్ణా ।
కారాదిక మగు నిఖిలముఁ గడఁద్రోయుచు నిం ।
డారిన చిత్సుఖరూపుం ।
డైరంజిలుచుండుఁ దానునశ్రాంతంబుక్ ॥ 41

టీక. సార + అర్థవేది = పరమార్థమును (జ్ఞానమును) తెలిసినవాఁడు, వర్ణ + ఆకార + ఆదికము + అగు=కులము (బ్రాహ్మణుఁడు మొదలయిన జాతులు) రూపము (మనుష్యుఁడు మొదలయిన రూపములు) మొదలయినవి కలదియగు, నిఖిలము = (ఈ కనుపడు) సమస్త ప్రపంచమును, కడఁద్రోయుచుక్ = (ఇదంతయును నవిద్యచేత నేర్పాటయినదని) విడనాడుచు, నిండారిన=పరిపూర్ణంబయిన, చిత్ సుఖరూపుండు +

ఐ = జ్ఞానానందస్వరూపుండు ఐ, తాను, అశ్రాంతంబుఁగ = ఎల్లప్పుడును, రంజిలుచుండుఁగ = ఆనందించుచుండును.

తా. తెలివి నెఱింగినవాఁడు అవిద్యచేత నేర్పాటు చేయఁబడిన యీపేర్లును రూపములును మొదలయినవి గల లోకంబునంతయును ఆత్మకన్నను ప్రత్యేకంబయినదానినిగా నెఱింగి సత్యంబై జ్ఞానానందమయంబై సుషుప్తియందు విభజించుటకు వీలులేని అఖండస్వరూపుఁడయిన తనయందు మనస్సు అనునది లేమింజేసి సమస్తంబయిన జగంబును లేనిదేయగును,| కాఁబట్టి యిది యంతయును మనస్సుచేతఁ గల్పింపబడినదే కాని సత్యంబు కాదని నిశ్చయించి యెడతెగని యానంద మయంబయిన రూపంబుతో నుండును.

అవతారిక. జ్ఞాత - జ్ఞానము - జ్ఞేయము (తెలిసికొనువాఁడు - తెలివి - తెలిసికోఁదగినది) అను త్రిపుటి (మూఁటి సముదాయము) తేఁటతెల్లముగాఁ గనుపడుచున్నది కదా? అప్పుడు ఆత్మకు ఒకటి అను స్వభావ ముండుటకు వీలెట్లగును? అను ప్రశ్నకు సమాధానముగా ఆత్మలో ఈ భేదంబులు ఉండుట నిక్కముకాదని తెల్పఁబడియెడిని.

శ్లో॥ జ్ఞాతృజ్ఞాన జ్ఞేయ భేదః, పరే నాత్మని విద్యతే ।
చిదానందైక రూపత్వా, ద్దీప్యతే స్వయమేవ తత్ ॥

క॥ జ్ఞానము జ్ఞేయము జ్ఞాతయు ।
నానామరువిభేదములు చనవు విభునిఁ జిదే ।
కానందుండగు కతమునఁ ।
దా నిచ్చలు నివ్వటిల్లుఁ దనకుం దానై ॥

టీక. జ్ఞానముఁ = తెలివియును, జ్ఞేయముఁ = తెలిసికొనఁదగినదియును, జ్ఞాతయుఁ = తెలిసికొను వాఁడును, నాఁ = అని, అమరు = ఒప్పునట్టి, విభేదములు=భేదములు, విభునిఁ= పరమాత్మునిని, చనవు = చెందవు, (అతఁడు), చిత్ = ఏక + ఆనందుండు జ్ఞానానందైక రూపుండు, అగు కతమునఁ = అయిన కారణము నంజేసి, తాను, నిచ్చలుఁ = ఎల్లప్పుడును తనకుతానై, నివ్వటిల్లుఁ = ప్రకాశించును.

తా. ఆత్మయందు స్వప్నజాగ్రదవస్థలయందు తెలిసి తెలిసికొనువాఁడు తెలిసికొనబడఁదగినది అను భేదములు కానుపించెడిని. అయినను ఈ భేదములు నిజమునకు ఆత్మలో లేవు, కనుక ఇయ్యవి అసత్యంబుగా అవిద్యచేత ఆత్మకుఁ గల్పింపఁబడి వ్యావహారికముగా ఆత్మలోఁ గనుపట్టు చున్నవి. కాని మహావాక్యాభిప్రాయప్రకారముగా విచారించిన యెడల ఆత్మయందీభేదము ఎంతమాత్రమును ఏరీతిగాను లేదు. ఎందు కందురా ? ఆత్మసత్యజ్ఞానానందమయుండు. కనుక స్వయంప్రకాశుండగును.

అవతారిక. "వివిక్తదేశ" శ్లో॥ మొ॥ "జ్ఞాతృజ్ఞాన" శ్లో॥ వఱకు మనన నిదిధ్యాసనపద్ధతులు చెప్పఁ బడినవి. ఈ పయినను శుద్ధవస్తుధ్యానమునకుఁ బ్రత్యక్షఫలంబు చెప్పఁ బడియెడిని.

శ్లో॥ ఏవమాత్మారణౌధ్యాన, మథనే సతతం కృతే ।
ఉదితావగతిజ్వాలా, సర్వాజ్ఞానేంధనం దహేత్ ॥

కం॥ ఈవగ నాత్మారణిలో ।
భావ నయను నిత్యమథన భవ్యక్రియచే ।

నావిర్భవించు జ్ఞానశి ।
ఖావిసర మెఱుంగమియను కట్టెల నేర్చున్ ॥ 43

టీక. ఈవగన్ = ఈరీతిగా, ఆత్మ + అరణౌ = ఆత్మయను అరణికొయ్యయందు, భావన=ధ్యానము, అను, నిత్య=ఎడతెగని, మథన = తఱచుట, (అనునట్టి), భవ్యక్రియచే = మంచిపనిచేత, ఆవిర్భవించు = పుట్టునట్టి, జ్ఞాన = తెల్వియనునట్టి, శిఖావిసరము = జ్వాలలసమూహము, ఎఱుంగమి = అజ్ఞానము, అను, కట్టెలన్ = కఱ్ఱలను, ఏర్చున్ = కాల్చివేయును.

తా. ఈరీతిగా ఆత్మయనెడు అరణికొయ్యయందు ధ్యానంబను మథనంబుం గావించినచో జ్ఞానంబనునగ్ని జ్వాలాసమూహంబేర్పడి అజ్ఞానంబను వంటచెఱకులను గాల్చిపాఱవేయును.

(రూపకాలంకారము).

అవతారిక. జీవాత్మైక్య జ్ఞానములో దేహంబును ఇంద్రియంబులును తాను అను భ్రాంతి సంపూర్ణముగా నశించును. దానంజేసి సచ్చిదానందమయుండు అయిన పరమాత్మ స్వయంబుగాఁ దానే కనుపడును అనిచెప్పఁబడియెడిని.

శ్లో॥ అరుణేనేవబోధేన, పూర్వం సంతమసే హృతే ।
తత ఆవిర్భవే దాత్మా, స్వయమే వాంశుమానివ ॥

కం॥ మునుమున్నగ సంతమసం
బును జొక్కపుటెఱుక యనెడు పొడుపుంజాయల్ ।
తునిచిన యంతటఁ బ్రద్యో ।
తనుచాడ్పున నాత్మ తనకుఁ దాన వెలుంగున్ ॥ 44

టీక. మునుమున్నుగన్ = ముందుగా, సంతమసంబును = (అజ్ఞానము అను) చీఁకటిని, చొక్కపు + ఎఱుక అనెడు = నిర్మలజ్ఞానము అనునట్టి, పొడుపుంజాయల్, అరుణకాంతులు, తునిచినయంతటన్ = భంగము చేయఁగా, ప్రద్యోతను చాడ్పునన్ = సూర్యునిరీతిగా, ఆత్మ, తనకుతానే, వెలుంగును. (రూపకానుప్రాణిత శ్లేషాలంకారము)

అవతారిక. ఆత్మనిత్య జ్ఞానస్వరూపి. కాఁబట్టి యతనిని నజ్ఞానంబునం జేసి పొందుటకు వీలులేదు. జ్ఞానంబునం జేసియె యాత్మను పొందవలయునని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ ఆత్మాతు సతతం ప్రాప్తో౽, ప్యప్రాప్తవదవిద్యయా ।
తన్నాశే ప్రాప్తవద్భాతి, స్వకంఠాభరణం యథా ॥

కం॥ పరమాత్ముఁ డెల్లకాలము ।
దొరకియును నవిద్యకతన దొరకం డదియున్ ।
సరిపోయినచో నిజకం ।
ధరమందలి తొడవు వోలెఁ దక్కి వెలుంగున్ ॥ 45

టీక. పరమాత్ముఁడు ఎల్లకాలమును, దొరకియును - లభించువాఁడె యయినప్పటికిని, అవిద్యకతనన్ = అజ్ఞానకారణంబునఁ జేసి, దొరకఁడు = లభింపడు. అదియున్ = ఆ యజ్ఞానంబు, సరిపోయినచోన్ = నశించినయెడల, నిజకంధరమందలి = స్వంతమయినమెడలోని, తొడవువోలెన్ = ఆభరణమువలె, తక్కి = స్వాధీనంబై, వెలుంగును.

తా. ఒకానొకఁడు మైమఱపునం జేసి తన కంఠంబునం దుండు నొకానొక యాభరణంబు లేదని దుఃఖము నొంది

కొంతకాలంబునకు తెల్విగల్గి యది తనమెడలోనుండుట రెఱింగి సంతసంబునొందును. ఆరీతిగా సత్యజ్ఞానానందమయుఁడయిన పరమాత్ముండు అంతట తానే యున్నాఁడు. అయినప్పటికిని సంసారములోఁ బడినవాఁ డా సంగతిని మఱచి తెల్విఁజెంది తన్నుఁదా నెఱింగి నిత్యానందమయుండుగాఁ గాన్పించెడిని.

అవతారిక. సచ్చిదానందమయుండై జీవుండు పరమాత్మకన్న నితరుండుగా నుండునుగదా ? అట్టిజీవునకును పరమాత్మకును ఐక్యమని జెప్పుటకే రీతిగా వీల్పడును ? అను ననుమానంబునకు సమాధానము.

శ్లో॥ స్థాణౌ పురుషవద్భ్రాంత్యా, కృతా బ్రహ్మణి జీవితా ।
జీవస్య తాత్త్వికే రూపే, తస్మిన్ దృష్టే నవర్తతే ॥

కం॥ ధ్రువమున బమ్మెరచే నరు ।
నవలోకించెడు పడువున నాత్మనిలో జీ ।
వవికల్ప మడరుఁ దత్త ।
త్త్వవిధ మెఱుఁగ నాత్మ జీవతాత్యక్తుఁడగున్ ॥ 46

టీక. బమ్మెరచేన్ = భ్రమతో, ధ్రువమునన్ = (స్థిరమయిన) కొయ్యయందు, నరున్ = మనుష్యునిని, అవలోకించెడువడువునన్ = చూచురీతిగా, ఆత్మలోన్, జీవవికల్పము = జీవుఁడు అనువికారభావము, అడరున్ = ఒప్పును, తత్ + తత్త్వవిధము + ఎఱుఁగన్ = ఆ జీవునియొక్క యథార్థరీతిని నెఱింగినయెడల, ఆత్మ = ఆత్ముండు, జీవతాత్యక్తుఁడు + అగున్=జీవుఁడు అనుస్వభావమునుండి విముక్తుఁడగును.

తా. చీకటిలో నొకమొద్దుఁజూచి దొంగగా భ్రమించినప్పుడు దానివలన భయకంపంబు లేర్పడును. కాని దాని నిజస్థితి తెలిసినతరువాత ఆ మొద్దునందు నారోపింపఁబడియుండిన దొంగ యను స్వభావము పోయి దానివలని భయకంపాదులు నాశంబగును. ఆ రీతిగానే భ్రాంతింజేసి పరమాత్మయందుఁ గల్పింపఁబడిన జీవత్వమునుగూర్చి శ్రుత్యుక్త పద్ధతిగా నరసినయెడల తజ్జీవత్వము మాయంబయిపోయి తాను కర్తృత్వభోక్తృత్వంబులును చింతచీఁకటులును లేని పరమాత్ముఁడగును అని భావము.

అవతారిక. నరుఁడను నేను - నా కొడుకువీఁడు అని కనుపడుచున్నప్పుడు నేను నరుఁడను కాననుట యెట్లను ననుమానంబునకు "అది యంతయు భ్రాంతివలన" నని సమాధానము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ తత్త్వస్వరూపానుభవా, దుత్పన్నం జ్ఞానమంజసా ।
అహం మమేతి చాజ్ఞానం, బాధతే దిగ్భ్రమాదివత్ ॥

క॥ పరమాత్మ రూపచింతా ।
పరిపాక ప్రభవబోధభానుద్యుతిస ।
త్వరముగ నాయది నే నని ।
మరపెడు నజ్ఞాన దిగ్భ్రమంబును బాపున్ ॥ 47

టీక. పరమాత్మ = పరమాత్మునియొక్క, రూప చింతా = కలరూపును విచారించుటయొక్క, పరిపాకప్రభవ=

నిండుతనమునుండి యేర్పడు, బోధభానుద్యుతి = జ్ఞానము అను సూర్యప్రకాశము, సత్వరముగఁ = వేగముగా, "నాయది" "నేను" అని, మరపెడి = తెల్వి తప్పించునట్టి (అజ్ఞానము అను), దిక్ + భ్రమంబును = దిక్కుఁ తెలియనిరీతిని, పోఁపును = పోఁగొట్టును.

తా. చీఁకటిలో దిక్కులు తెలియక భ్రమించువానికి సూర్యదర్శనంబునం జేసి ఆకలతపోయినట్లు అభేదాత్మాను భవంబునం జేసి "నేను నాయది" అను అజ్ఞానంబు పూర్ణంబుగా నశించును.

(రూపకాలంకారము.)

అవతారిక. ఆత్మతత్వమెఱింగిన వానికంతయును దన్మయంబుగానే కనుపడునని తెల్పఁబడుచున్నది.

శ్లో॥ సమ్యగ్వి జ్ఞానవాన్యోగీ, స్వాత్మన్యే వాఖిలంస్థితమ్ ।
ఏకంచ సర్వ మాత్మాన, మీక్షతే జ్ఞానచక్షుషా ॥

కం॥ సమధిక సంఖ్యాకృతసుఖ ।
యమివరుఁ డఖిలంబును దనయం దిడియాస ।
ర్వము నిర్విశేషమగు బ్ర ।
హ్మ మటంచుం జూచు సంవిదక్షులచేతఁ ॥ 48

టీక. సమధికసంఖ్యాకృతముఖయమివరుడు = విశేషమయిన విజ్ఞానము గా యోగీశ్వరుఁడు, అఖిలంబును = సమస్తమును, తనయందు, ఇడి = ఏర్పాటుచేసికొని, సర్వము, నిర్విశేషము + అగు = సమము అయిన,

బ్రహ్మమును, అంటుంచు, సంవిత్ + అక్షులచేతన్ = జ్ఞాన నేత్రంబులతో, చూచును.

తా. అనుమానాలోచనాది వైపరీత్యములు లేని బ్రహ్మజ్ఞాని సర్వమును తనయందే యుండినట్లుగాను, అన్నియును దనతో సమానముగాను, తానుగాను, జ్ఞానదృష్టితో నెఱింగి యానందమయుండై యుండును.

అవతారిక. ప్రత్యేకముగా కానవచ్చుచున్న యీ లోకం బాత్మకన్నఁ బ్రత్యేకంబయినది కానట్లు చెప్పుటకెట్లు వీల్పడునను ననుమానంబునకు సోదాహరణంబుగాఁ బ్రత్యుత్తరము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ ఆత్మైవేదం జగత్సర్వ, మాత్మనోఽన్యన్న కించన ।
మృదోయద్వద్ఘటాదీని, స్వాత్మానం సర్వమీక్షతే ॥

కం॥ భాండములకన్న మృత్స్నయు ।
నొండైనది గాని భంగి నొప్పఁడు, పరమా ।
త్మం డీ దృష్టములకన ।
న్యుండయి యాతఁడె, జగమని యోగి దలంచున్ ॥ 49

టీక. మృత్స్నయున్ = మట్టి, భాండములకన్నన్ = కుండలకన్న, ఒండయినది=ప్రత్యేకంబయినది, కాని, భంగిన్ = రీతిగా, ఈ, దృష్టములకు = కనుపడునట్టివానికి, పరమాత్ముండు, అన్యుండయి = ప్రత్యేకమయినవాఁడై, ఒప్పఁడు = ఉండఁడు, ఆతఁడె = ఆ పరమాత్ముఁడె, జగము = లోకము. అని, యోగి = ఆత్మజ్ఞాని, తలంచును.

తా. మట్టితోఁ జేయఁబడిన కుండలు వేఱువేఱుగాఁ దోఁచినప్పటికిని వాని ముఖ్యకారణవస్తువయిన మట్టి యొక్క టే యయినట్లు ఈ నామరూపమయంబయిన ప్రపంచంబంతయును జ్ఞానదృష్టితోఁ జూచినచోఁ బరమాత్మని కన్న నన్యంబయినది కాదనియు ఈ కనుపడువాని కన్నిటికిని ముఖ్యకారణం బాత్మయే అనియు నభేదభావమును జ్ఞాని చెందుచున్నాఁడు.

(ఉపమానాలంకారము).

అవతారిక. పయినఁ జెప్పఁబడిన యవస్థయే జీవన్ముక్తి యని వచింపఁబడుచున్నది.

శ్లో॥ జీవన్ముక్తిస్తు త ద్విద్యా, త్పూర్వోపాధిగుణాన్త్యజేత్ ।
ససచ్చిదాది ధర్మత్వాత్, భజే భ్రమరకీటవత్ ॥

కం॥ జీవన్ముక్తి యనంబడుఁ ।
గోవిదుని మొదటి యుపాధి గుణమోక్షము తా ।
దైవాఱును గీటంబళి ।
కైవడిఁ బరుఁడై చిదాది ఘనధర్మతతిన్ ॥ 50

టీక. కోవిదుని = జ్ఞానియొక్క మొదటి = మొదటఁ జెప్పఁబడిన, ఉపాధిగుణమోక్షము = దేహములు ఇంద్రియములు గుణములును అనువానినుండి విడుదల, జీవత్ + ముక్తి = బ్రతికియుండఁగానే (జీవునికి) విడుఁదల, అనఁబడును తాను = ఆ జ్ఞాని, కీటంబు అళికైవడిన్ = పురుగుతుమ్మెద అయినరీతిని (భ్రమరకీటన్యాయముగా), పరుఁడు + ఐ,చిత్ +

ఆదిఘనధర్మతతిఁ = జ్ఞానాదుల (జ్ఞానము ఆనందము మొదలయినవాని) యొక్క గొప్పధర్మములతోఁ, పరుఁడై = పరమాత్ముఁడై, దైవాఱును = ప్రకాశించును.

తా. తుమ్మెద యొకానొక పురుగును గైకొనివచ్చి కొన్నిపద్ధతులు చేసినంత ఆ పురుగు భయముతోఁ గదలక యుండి తానును తుమ్మెదరూపమును జెందును. ఆ రీతిగానే శ్రవణమననాదులయిన పయినఁదెల్పినపద్ధతులచేత ఆత్మవిచారణము జరగఁగా జీవుండు బ్రహ్మస్వరూపంబును జెంది వృత్తిలేని వాఁడై యుండుట జీవన్ముక్తి.

అవతారిక. ఆత్మ ఎప్పుడును ఆనందముయుండు.

శ్లో॥ తీర్త్వా మోహార్ణవం హత్వా, రాగద్వేషాదిరాక్షసాన్ ।
యోగీ శాంతిసమాయుక్తః, ఆత్మారామో విరాజతే ॥

కం॥ యోగియు మోహాబ్ధిఁగడచి ।
రాగద్వేషాదిదైత్య రాజి నడఁచి తా ।
రాగిలు నాత్మారాముం ।
డై గెంటని శాంతి మదిని నలరారంగన్ ॥ 51

టీక. యోగియున్ = జ్ఞాని, మోహ + అబ్ధిన్ = అజ్ఞానము అను సముద్రమును, కడచి = దాఁటి, రాగద్వేష + ఆది దైత్యరాజిన్ = కోరిక విరోధము మొదలయిన రాక్షసుల యొక్క, వరసను అడఁచి = అణఁగించి, తాను, ఆత్మ + అ + రాముండై, ఆత్మయను విష్ణువగు శ్రీరాముఁడై (ఆత్మ శ్రీరామునింబోలి), మదిని = మనస్సునందు, గెంట

ని శాంతి = అణపఁబడని శాంతి, అలరారంగన్ = ఒప్పఁగా, రాగిలున్ = ఒప్పును.

(రూపక శ్లేష)

తా. శ్రీరామచంద్రులవారు సముద్రంబు దాఁటి రాక్షసులను సంహారంబు గావించి సీతను చెంది తన పురికి నేతెంచి ప్రకాశించిన తెఱంగున జ్ఞాని యయినవాఁడు జ్ఞానంబని యెడి ఓడతో నజ్ఞానంబనునట్టి సముద్రంబును దాఁటి కామ క్రోధములు మొదలయిన శత్రురాక్షసులను సంహారంబు గావించి శాంతి యను దేవిని జెంది సర్వదా సుషుప్తిలో నున్నట్లుగా వృత్తులు లేక సదాఽఽనందమయుండుగాఁ దనరుచున్నాఁడు అని భావంబు. (శ్రీమద్రామాయణకథ అనుసంధేయము).

శ్లో॥ బాహ్యానిత్యసుఖాసక్తిం, హిత్వాఽఽత్మసుఖ నిర్వృతః ।
ఘటస్థదీపవచ్ఛశ్వ, దంతరేవ ప్రకాశతే ॥

కం॥ వెలుపలి నశ్వరసౌఖ్యం ।
బులయందలి తగులు ద్రోఁచి బుధుఁ డాత్మసుఖో ।
జ్జ్వలమతియై తనలోని ।
చ్చలు వెలయు ఘటస్థదీప సంకాశముగన్ ॥ 52

టీక. వెలుపలి = బయటి, నశ్వర = నశించునట్టి, (కనులు ముక్కులు మొదలయినవానిచే ననుభవింపఁగిన) సౌఖ్యంబులయందలి, తగులు = సంబంధమును, త్రోఁచి = వదలి, బుధుఁడు = జ్ఞాని (అయినవాఁడు,) ఉజ్జ్వలమతియై =

ప్రకాశించు మనస్సుగలవాఁడై, ఘటస్థదీపసంకాశముగన్ = కుప్పెలోని దీపము పోల్కితో, తనలో, నిచ్చలున్ = ఎల్లప్పుడును, వెలయున్ = ఒప్పును,

తా. విషయవాసనల నన్నిటిని విడిచి నిత్యానందమ యుండయిన జీవుండు కుప్పిలోని దీపంబుంబలె తనకుఁదానే వెలుంగుచుఁ దనకుఁదానే సాక్షిగా నుండును.

(ఉపమానాలంకారము)

అవతారిక. పయినఁజెప్పిన రీతిని జీవన్ముక్తి నొందిన జీవుండు ప్రారబ్ధ వినాశపర్యంతమును ఉండవలసిన పద్ధతి శ్రీ జగద్గురువులవారిచే సెలవీయఁ బడుచున్నది.

శ్లో॥ ఉపాధిస్థోఽపి తద్ధర్మైః, రలిప్తో వ్యోమవన్మునిః ।
సర్వవిన్మూఢవత్తిష్ఠే, దసక్తో వాయువచ్చరేత్ ॥

కం॥ మునియు నుపాధిస్థితుఁడ ।
య్యు నభముక్రియఁ దద్గుణౌఘ మొందక సర్వం।
బు నెఱింగి మొఱకుఁబోలుచు
ననిలంబుకరణి నసక్తుఁడై చరియించున్ ॥ 53

టీక. మునియున్ = తెల్విగలవాఁడు (ముని = ఋషి = యోగి = జ్ఞాని,) ఉపాధిస్థితుఁడు = దేహాము మొదలయినయుపాధులలో నుండువాఁడు, అయ్యును = అయినను, నభముక్రియన్ = (కుండలు మొదలయినవానిలో నుండు) ఆకసము రీతిగా, తత్ + గుణ = ఓఘము = వాని గుణముల సమూ

హాము‌ను, ఒందక = ఛెందక, సర్వంబును, ఎఱింగి, మొఱకున్ = మూర్ఖునిని, పోలుచు, అనిలంబుకరణిన్ = గాలివలె, అస క్తుఁడు = కోర్కి నొందనివాఁడు, ఐ, చరియించున్ = సంచరించును.

తా. కుండలు మొదలయిన యుపాధులయందుండు నాక సం బాకుండలు మొదలయిన వానితో నెట్టి సంబంధము నొంది యుండ నట్లుగా జీవన్ముక్తి నొందినవాఁడు దేహాద్యుపాధి సంబంధంబు నొందక తనకన్నియును దెలిసియుండినప్పటికిని నేమియు నెఱుంగని యట్లు మెలఁగుచు కోర్కులు లేనివాఁడై గాలివలెనే ప్రారబ్ధ వినాశపర్యంతమును సంచరించు చుండును.

(ఉపమానాలంకారము.)

అవతారిక. దేహవినాశానంతరము కైవల్యాలాభ (శరీరము లేనిది) మేనా ? యను ననుమానమునకు సమాధానము.

శ్లో॥ ఉపాధివిలయా ద్విష్ణౌ, నిర్విశేషం విశేన్మునిః ।
జలే జలం వియ ద్వ్యోమ్ని, తేజ స్తేజసి వా యథా ॥

కం॥ జ్ఞానియు నుపాధు లంతం ।
బైనంతన నిర్విభేదుఁడయి విష్ణువునన్ ।
లీనుఁడగు నీరు నీరము ।
లోనగ్గిని నగ్ని మిన్నులో మిన్నుక్రియన్ ॥ 54

టీక. ఉపాధులు = దేహములు (3) అంతం బైనంతన, జ్ఞాని (యున్), నిర్విభేదుండు = భేదము లేనివాఁడు, అయి,

విష్ణువున౯ = (అంతటను వ్యాపించినట్టి) పరమాత్మునిలో, నీరు, నీరములో౯ = నీటిలోను, అగ్ని, అగ్గిని = అగ్నిలోను, మిన్నులో = ఆకాశములో, మిన్ను = ఆకాశమును, క్రియ౯= రీతిగా, లీనుఁడు + అగు౯ = చేరినవాఁడగును.

తా. కుండలోనుండు నీరును అగ్నియును ఆకాశమును ఆకుండను విడిచి నీరు నీటిలోను (సముద్రములో) అగ్నిగొప్ప అగ్నిలోను ఆకాశ మఖండాకాశములోను చేరి ఆయాయఖండ వస్తువులయొక్క స్వరూపంబులను జెందిన తెఱంగున అంతః కరణాది శరీరత్రయ విముక్తిం జెందగానే జీవుండు శరీరములు లేని కేవలత్వంబును/ బొందిన మోక్ష ప్రాప్తుఁడగును. వాఁడు జ్ఞానానందస్వరూపమయిన సుషుప్తిం జెంది మరల నిద్రమేల్కన్న వానివలె లోకాభిముఖుండుగాక మఱియొక శరీరంబును బొందక సచ్చిదానందమయుండగును. (సుషుప్తి నందఱును అనుభవింతురు. కాని వారికజ్ఞానం బుండుటంజేసి జీవుండిట్టి యెడతెగని యానందమయుండని తెలియఁడు. అందుండువానికి ఏభేదము లేక అంతయును నఖండముగా తానుగాక తదవస్థలో వే ఱొద్దియును నుండమింజేసి యయ్యది నిష్ప్రపంచమయంబుగాను దుఃఖంబు లేనందున సౌఖ్యమయంబుగాను ఉండును.)

(విదేహ కైవల్యప్రాప్తి ఉపమానంబులతో జెప్పఁబడినది. కనుక ఉల్లేఖము.)

అవతారిక. సర్వాతిగంబయిన బ్రహ్మంబు యొక్క తాటస్థ్యలక్షణమునుగూర్చి శ్రీవారు 3 శ్లోకములను సెల విచ్చుచున్నారు.

శ్లో॥ యల్లాభా న్నాపరో లాభో, యత్సుఖా న్నాపరం సుఖం ।
యజ్జ్ఞానా న్నాపరంజ్ఞానం, తద్బ్రహ్మే త్యవధారయేత్ ॥

కం॥ ఏలాభ మఖిలలాభో ।
త్తాలంబగు, నే సుఖమును దక్కుసుఖంబుల్ ।
వోలవు, లేదే యెఱుకకు ।
మేలైన యెఱుక, యదియసుమీ బ్రహ్మ మగుర్ ॥ 55

టీక. ఏ = దేనియొక్క, లాభము = దొరకుట, అఖిల లాభ + ఉత్తాలంబు = సమస్తలాభములలో నెచ్చయినది, అగునో, ఏ = దేనియొక్క, సుఖమును, తక్కు = తక్కిన, సుఖంబులు, పోలవు(వో), ఏ = (దేనియొక్క,) ఎఱుకకు = తెల్వికన్నను మేలయిన, ఎఱుక = తెల్వి, లేదు (దో) అదియు, బ్రహ్మము అగును సుమీ !

తా. ఏది లభించుటకంటె నెచ్చయిన లాభమును దేని సౌఖ్యమునకన్న నెచ్చయిన సుఖంబును దేని తెల్వికన్న నెచ్చ యిన తెల్వియును లేవో అదియే పరబ్రహ్మము.

శ్లో॥ యద్దృష్ట్వా నాపరం దృశ్యం, యద్భూత్వా న పునర్భవః ।
యజ్జ్ఞాత్వా నాపరంజ్ఞేయం, తద్బ్రహ్మేత్య వధారయేత్ ॥

కం॥ ఎది దోఁపదృశ్యమొండుం ।
డదు, దేని నెనయఁ బునర్జ నన ముక్కుఱు, నె ।
య్యది బుద్ధమైన నొప్పా ।
రదితర వేద్యం, బదియె పరబ్రహ్మ మగుర్ ॥ 56

టీక. ఏది, తోఁపక = కన్పడినయెడల, = దృశ్యము చూడఁదగినది, ఒండు = మఱియొకటి, ఉండదు(దో), దేనిని, ఎనయక = చెందినయెడల, పునః + జననము = మరలఁబుట్టుట యనునది, ఉక్కు + అఱుక = వినాశమొందునో (నసితప్పునో), ఎయ్యది, బుద్ధము + ఐనక = తెలియఁబడినదయినచోఁ, ఇతరవేద్యంబు = తెలియఁదగినట్టిది మఱియొకటిఁ, ఒప్పారదు=ఉండదో, అదియె,పరబ్రహ్మము అగును.

తా. దేనినిగనుంగొన్నపిమ్మటఁ జూడఁదగినదియును, దేనిం జెందినపిమ్మటఁ బునర్జన్మంబును, దేని నెఱింగిన పిమ్మట నెఱుఁగఁ దగినదియును నుండవో అదియే పరబ్రహ్మము.

శ్లో॥ తిర్య గూర్ధ్వమధః పూర్ణం, సచ్చిదానందమద్వయమ్ ।
అనంతం నిత్యమేకం య, త్త ద్బ్రహ్మేత్యవధారయేత్ ॥

కం॥ క్రిందను మీఁదనునడుమను ।
గ్రందై యెయ్యదినెరసియుఁ గడు సత్యచిదా ।
నందైక మనంతము నయి ।
పొందుకొను నెదియదిబ్రహ్మముగ నెన్నఁదగుక ॥ 57

టీక. ఎయ్యది = ఏది, క్రిందను = క్రిందికిని, మీఁదను= పయికిని, క్రందై = నిండుకొన్నదై, నెరసి = వ్యాపించి, నెగడుక = ప్రకాశించునో, సత్యచిత్ + అనంద + ఏకముఁ అఖండసచ్చిదానందమును, అనంతముక = అంతులేనిదియును, అయి, పొందుకొనుక = ఒప్పునో, అది, బ్రహ్మముగా, ఎన్నఁదగును.

తా. క్రిందికిని - మీఁదికిని ప్రక్కలకును అంతటను వ్యాపించి అంతులేని సచ్చిదానందమయంబు అయినదియును నిత్యంబయినదియును అగువస్తువే బ్రహ్మము.

అవతారిక. బ్రహ్మేతర వస్తువులగు నింద్రియాదు లసత్తులని యుపనిషదభిప్రాయమని తెల్పఁబడు చున్నయది.

శ్లో॥ అతద్వ్యావృత్తిరూపేణ, వేదాంతైర్లక్ష్యతే ఽవ్యయమ్ ।
అఖండానందమేకం య, త్తద్బ్రహ్మేత్యవధారయేత్ ॥

కం॥ శ్రుతిసారమెట్టిమూర్తికి ॥
వ్యతిరిక్తంబుల నసత్యమని కను నయ్యా ।
చ్యుతుని నఖండసుఖైకా ।
కృతిని బరబ్రహ్మమనుచు దృఢపఱుపఁ దగున్ ॥ 58

టీక. శ్రుతిసారము = వేదాంతము, ఎట్టి, మూర్తికి = స్వరూపంబునకు, వ్యతిరిక్తంబులన్ = ప్రత్యేకంబులయిన వానిని, అసత్యము + అని = అసత్తు అని, కనున్ = తలంచునో, ఆ, అచ్యుతునిన్ = చెడిపోవుట లేనివాఁడును, అఖండసుఖ + ఏక + ఆకృతిని = అంతులేని సుఖముయొక్క గొప్ప రూపుగల వాఁడును అగువానిని, పరబ్రహ్మము, అనుచున్ = అని, దృఢపఱుపఁదగును.

తా. బ్రహ్మమునకుఁ బ్రత్యేకంబులయిన దేహేంద్రియాదులు అసత్తనియును అఖండానందమయంబును అచ్యుతంబును అగు మిగిలినదే బ్రహ్మంబని యుపనిషదభిప్రాయము.

అవతారిక. బ్రహ్మ మొదలయిన వారికి నఖండా నందంబు గలదుగదా ? అశ్వమేధములు మొదలయిన తల్లోకంబులను పొందుపొంతురెఁ గావింపఁబడుచున్నవి. అట్టివారు పరమాత్మ స్వరూపంబు లేల కారు. అను ననుమానంబునకుఁ బ్రత్యుత్తరంబు.

శ్లో॥ అఖండా నందరూపస్య, తస్యానందలవాశ్రితాః ।
బ్రహ్మాద్యాస్తారతమ్యేన, భవన్త్యా నందినోలవాః ॥

కం॥ అవికలసుఖ రూపుండయి ।
పావణిలు నయ్యాత్మ నెలమియందు నజాదుల్ ।
లవమొంది తరతమాప్తిని ।
నవరిల్లెద రల్పులగుచు నమ్మోదమునన్ ॥ 59

టీక. అవికల సుఖరూపుండు + అయి = అఖండా నంద రూపుండై, పావణిలు = ఒప్పునట్టి, ఆ, ఆత్మ = పరమాత్మని యొక్క, ఎలమి యందు = ఆనందమునందు, అజ + ఆదుల్ = బ్రహ్మవిష్ణుమహేశ్వరులు మొదలయిన వారు, లవము + ఒంది = ఒకకణమాత్రముగా పొంది, నమ్మోదమునన్ = (ఆ) ఆనందములో తరతమ + ఆప్తిన్ - తక్కువ ఎక్కువ అనురీతులను చెందుటచేతను, అల్పులు + అగుచున్ = చిన్నవారగుచు, నవరిల్లెదరు = పొసఁగెదరు.

తా. మృత్కణంబు నందును హిమాలయమునందును ఉండు మట్టియను వస్తువొక్కటే యయినను పరిమాణభేదము

న్నది. ఆరీతిగానే బ్రహ్మవిష్ణుముఖ్యములయిన సమస్తభూతంబులును భిన్నభిన్నానందంబుల నొందిన యట్లుగుటంజేసి వారియానందంబు లాత్మస్వరూపాఖండానందంబుతో సమంబులు కావు.

అవతారిక. ఆత్మేతరస్వరూపంబులయిన శరీరాదుల యందు నెచ్చయిన ప్రీతియును నాత్మయందు తక్కువయయిన ప్రీతియును నుండఁగా నాత్మ ప్రీతిస్థానం బేరీతిగాఁ గాఁగలడను ననుమానంబునకు సమాధానంబు.

శ్లో॥ తద్వ్యక్తమఖిలం వస్తు, వ్యవహారశ్చిదన్వితః ।
తస్మాత్సర్వగతం బ్రహ్మ, క్షీరేసర్పిరి వాఖిలే ॥

కం॥ తదుపాహితంబయి నిఖిల ।
పదార్థములు నెల్లక్రియలు ప్రజ్ఞాన్వితమై
పొదలుటచే నతఁ డంతటఁ ।
బొదివి పయోమిళితఘృతము వోలెఁ దనర్చున్ ॥ 60

టీక. నిఖిలపదార్థములును = పంచభూతాది సమస్త వస్తువులును, ఎల్లక్రియలును = అన్నిపనులును, తత్ + ఉపాహితంబు + అయి = ఆయాత్మనిచేత నొప్పఁబడి, ప్రజ్ఞా + అన్వితమై = తెల్వితోఁగూడినరీతిని. పొదలుటచే, అతఁడు = ఆపరమాత్ముఁడు, అంతటను, పొదివి = వ్యాపించి (ఒప్పి), పయః + మిళితఘృతముపోలెన్ = పాలలోఁగలసిన నేయి వలె, తనర్చున్ = ఒప్పును.

తా. పాలయందంతటను సత్పదార్థంబయిన నేయి వ్యాపించియుండుటవల్ల అది మనకు నిష్టముగా నుండును.

అందుండి నేయి చిలికికై కొనఁబడినచో ఆ నేయి మనకు మిక్కిలి ప్రేమపాత్రమగును. ఆరీతిగానే శరీరములు ఇంద్రియములు మొదలయినవి పరమాత్మతో జేరియుండినందున మనకుఁ బ్రీతి పాత్రము లగుచున్నవి. కాని మహావాక్యానుభవ ప్రకారవిచారణమునం జేసి పరమాత్మయే ప్రీతిపాత్రవస్తువని తెలియనగును.

(ఉపమానాలంకారము)

అవతారిక. ఆత్మయొక్క సర్వవ్యాపకత్వము నిర్ణయింబగుటకుఁ గాను శరీరేంద్రియాది నిషేధమునంజేసి శేషించినరూపే యాత్మయని సమాధాన మేర్పడుచున్నది.

శ్లో॥ అన ణ్వస్థూల మహ్రస్వ, మదీర్ఘమజ మవ్యయమ్ ।
అరూపగుణవర్ణాఖ్యం, తద్బ్రహ్మేత్యవధారయేత్ ॥

కం॥ తనువును బీనము హ్రస్వం ।
బును దీర్ఘముఁ గాక రూపు పుట్టువు వర్ణం
బును గుణము పేరు వొరయక ।
సనాతనంబగునది యె లసద్బ్రహ్మ మగున్ ॥ 61

టీక. తనువును = సూక్ష్మంబును, పీనమున్ = లావయినదియును, హ్రస్వంబును = పొట్టిదియును, దీర్ఘమున్ = పొడవుదియును, కాక, రూపును పుట్టువును వర్ణంబును గుణమును పేరును, పొరయక = లేక, సనాతనంబు = ఎల్లప్పుడును ఉండునది, ఆగునదియే, లసద్బ్రహ్మము = పరబ్రహ్మము, అగును. (తాత్పర్యము సులభము.)

అవతారిక. బ్రహ్మజ్ఞానము బలపడుపొంటె బ్రహ్మస్వరూపంబింకను మూఁడు శ్లోకంబులతో శ్రీవారిచేఁ దెలియజేయఁబడుచున్నది.

శ్లో॥ యద్భాసా భాసతేఽర్కాది, ర్భాస్యైర్యత్తు న భాసతే ।
యేనసర్వమిదంభాతి, తద్బ్రహ్మేత్యవధారయేత్ ॥ ✓

కం॥ ఏజిగిచే రవ్యాదులు
రాజిల్లెద, రెట్టి దీప్తి రవ్యాదులచే ।
రాజిల్లదెద్ది, దేనను ।
నీజగమెల్లఁ బొలుచునదియె తురీయముగన్ ॥ 62

టీక. ఏజిగిచేన్=ఏకాంతిచేత, రవి+ఆదులు = సూర్యుఁడు మొదలయినవారు, రాజిల్లెదరు = ప్రకాశింతురో, ఎట్టి దీప్తిన్ = ఎట్టికాంతితోడను, రవి + ఆదులచేన్ + సూర్యుడు మొదలయిన వారిచేతను, ఎద్ది = ఏది, రాజిల్లదు = ప్రకాశింపదో, దేనను = దేనినుండి, ఈ జగమెల్లను, పొల్చున్ = ఒప్పునో, అదియె, తురీయము = బ్రహ్మము, అగును.

తా॥ దేనంజేసి సూర్యచంద్రాదులకుఁ గాంతి కల్గునో, సూర్య చంద్రాదులవల్ల దేనికినెట్టి కాంతియును గల్గదో, దేని వలననే ఈవిశ్వంబు ప్రవర్తిల్లుచున్నదో, అదియే పరమాత్మ యగునని భావంబు.

శ్లో॥ స్వయమంతర్బహిర్వ్యాప్య, భాసయ న్నఖిలంజగత్ ।
బ్రహ్మప్రకాశతే వహ్ని, ప్రతప్తాయసపిండవత్ ॥

కం॥ తప్తమగు నినుపముద్దను
సప్తార్చికరణి సమస్త జగముల వెలిలో ।

వ్యాప్తమగుచు బ్రహ్మమునిజ
దీప్తిని నజ్జగములెల్లఁ దేల్చి వెలుంగున్ ॥ 63

టీక. త ప్తము అగు = కాఁచఁబడినదగు, ఇనుపముద్దను (లో), స ప్త+అర్చి కరణిన్ = అగ్నింబలె, సమస్తజగముల(యొక్క) వెలిన్ = బయటను, లో (పలను), వ్యాప్తము = వ్యాపించి నది, అగుచున్, బ్రహ్మము, నిజదీప్తిని = తనకాంతిలో, ఆజ గములెల్ల = ఆలోకముల నన్నింటిని, తేల్చి, వెలుంగును.

తా. అగ్నితప్తంబయిన యాయసగోళంబునందలి యగ్ని యన్న భాగంబునకును ఎట్లు వ్యాపించి వెల్గుచుండునో ఆరీతిగానే పరమాత్ముఁ డీలోకంబులయొక్క బయటను లోప లను నిండుకొన్న వాఁడై తానును వెలుంగుచుండును.

(ఉపమానాలంకారము)

అవతారిక. బ్రహ్మేతర వస్తు వసత్తని సోదాహరణం బుగా శ్రీవారిచేఁ దెల్పఁబడియెడిని.

శ్లో॥ జగద్విలక్షణం బ్రహ్మ, బ్రహ్మణోఽన్యన్న కించన ।
బ్రహ్మాన్యద్భాతి చేన్మిథ్యా, యథామరుమరీచికా ॥

క॥ జగమాత్మకంటె భిన్నం ।
బగునయ్యాత్మకును నన్య మణు వంతయిన ।
న్నెగడదు నెగడినచో మరు ।
మృగతృష్ణలతీరున నది మిథ్యయె తెలియన్ ॥ 64

టీక. జగము, ఆత్మకంటె, భిన్నంబు = ప్రత్యేకం బయినది, అగును, ఆయాత్మకు, అన్యంబు = ప్రత్యేకంబయి

నది, అణువంత అయినన్ = నలకయంత యయినను, నెగడదు = ఒప్పదు, నెగిడినచో = ఒకవేళనట్లు ఉండినచో, అది తెలియన్ = విచారించినచో, మరు మృగతృష్ణల తీఱునన్ = ఎండమావుల రీతిగా, మిథ్యయే = అసత్యమే.

తా. ఎండవేళను జేవిటి నేలను జూచినచో నక్కడ నీళ్లుండినట్లు తోఁచును కాని అక్కడ నిజముగా నీరుండదు కదా ? ఎండయేకదా యుండునది ! ఆరీతిగానే ఈ జగత్తంతయును ఆత్మకాకయును, అందు ఆయాధారవస్తువయిన యాత్మతప్ప వేఱువస్తువును ఉండనందున ఆత్మేతరంబుగాఁ గాన్పించునట్టి యీజగంబు మిథ్యయని వేదాంతోక్తులతో విచారించి తెలిసికొనవలయును.

(ఉపమానాలంకారము)

అవతారిక. ఈయర్థమే దార్ఢ్యముకొఱకు మరలఁ జెప్పఁబడుచున్నయది.

శ్లో॥ దృశ్యతేశ్రూయతేయద్యత్, బ్రహ్మణోన్యన్నతద్భవేత్ ।
తత్త్వజ్ఞానాచ్చతద్బ్రహ్మ, సచ్చిదానంద మవ్యయమ్ ॥

కం॥ ఎవిశ్రుతమును దృష్టము నగు ।
నవియును దత్త్వపరతిని నరయఁగ సచ్చినో
దవిశుద్ధైక పరబ్ర
హ్మవిధంబు వహించుఁ బోలవవి యన్యంబై ॥ 65

టీ. ఎవి, శ్రుతమాను-వినఁబడి (నవియును), దృష్టము౯= కనఁబడి (నవియును), అగు౯=అగునో, అవియును-అవికూడను, తత్త్వమతిని=విచారణవలన నేర్పడిన తెలివితో, ఆరయఁగ౯= విచారించిన యెడల, సత్+చిత్+మోదవిశుద్ధ+ఏకవిధంబు౯-సచ్చిదానందమయమును నిర్మలమును ఏకంబును నయిన బ్రహ్మస్వరూపంబును, వహించు౯=చెందును, అవి, అన్యంబై= ఇంకొక రీతిగ్రాయె, పోలవు-తోఁపవు.

శ్రీ దో. వేం. గుప్తగారి పాఠాంతర పద్యము.

కం॥ ఎదియెది వినఁబడుఁ గనఁబడు ।
నదియెల్ల౯ బ్రహ్మమునకు నన్యముగాఁద ।
య్యది తత్త్వజ్ఞానమున౯ ।
బొదలెడు సచ్చిదానందముగఁ బోరి నద్వయమై ॥

టీ॥ ఎది యెది, వినఁబడు(నో), కనఁబడు(నో), అదియెల్లను, బ్రహ్మమునకు, అన్యము కాదు, అయ్యది-అది, పోరి౯=బాగుగా తత్త్వజ్ఞానమున౯=విచారణవలని నిజమయిన తెలివిం జేసి, సత్+చిత్+మయముదముగ౯=సచ్చిదానందరూపము గలదిగాను, అద్వయము+ఐ తనకు వేఱులేనిది గానిదిగాను, పొదలెడి౯= ఒప్పును.

తా॥ ఏది యేది కనఁబడినను వినఁబడినను అదియంతయును బ్రహ్మంబేకాని యన్యంబుకాదు. తత్త్వజ్ఞానంబునం జేసి విచారించినచో నదియంతయును సచ్చిదానందమయంబును

నద్వితీయంబును నగు పరమాత్మ యని తోఁపఁగలదని మోక్షా భిలాషి యెఱుఁగవలయును.

అవతారిక:-బ్రహ్మము సర్వవ్యాపి యయినప్పుడు జ్ఞాన నేత్రంబునకే యేల కనుపడవలయును. అజ్ఞాననయనంబున కేల కన్పడఁగూడ దను ననుమానంబునకు సోదాహరణం బయిన సమాధానము.

శ్లో॥ సర్వగం సచ్చిదాత్మానం, జ్ఞానచక్షుర్నిరీక్షతే।
అజ్ఞాన చక్షుర్నేక్షేత, భాస్వంతం భాను మంధవత్ ॥

కం॥ జ్ఞానేక్షణుండు సత్య।
జ్ఞానానంద స్వరూపు సర్వగుఁ గను న।
జ్ఞానేక్షణుండు విలస।
ద్భానుని నంధుండువోలె దర్శింపఁ డొగిన్ ॥

టీక. జ్ఞాన + ఈక్షణుండు = తెల్వియే కన్నుగాఁగల వాఁడు, సత్య = జ్ఞాన + ఆనందస్వరూపున్ = సచ్చిదానంద స్వరూపుండును, సర్వగున్ = అంతటను ఉండువాఁడు (అయిన పరమాత్మను), కనున్ = చూచును, అజ్ఞాన + ఈక్షణుఁడు= తెల్వికన్ను లేనివాఁడు, అంధుఁడు = గ్రుడ్డివాఁడు! విలసద్భా నునిబోలె=ప్రకాశించు సూర్యుని(చూడఁజాలని) రీతిగా, (పర మాత్మను) దర్శింపఁడు = చూడఁడు.

శ్రీ దో. వేం. గు. గారి పాఠాం. పద్యము.

కం॥ జ్ఞాననయనుండు సర్వగు।
నానంద సదాత్ముఁ గాంచే నగు-భాస్వంతున్।

భానుం జీఁకు కనుగొనమి ।
యైన ట్లజ్ఞాన చక్షువాత్మఁగనఁడటుల్ ॥

టీక. జ్ఞాననయనుండు = జ్ఞానమయంబయిన చూపు గలవాఁడు, సర్వగుఁ = సర్వవ్యాపియును, ఆనందసత్ + ఆత్మ = సచ్చిదానంద మయుండయిన యాత్మనిని, కాంచఁ + అగుఁ = చూచుటకు వీలగును, చీఁకు = గ్రుడ్డివాఁడు, భాస్వంతుఁ = ప్రకాశించు వాఁడయిన, భానునిఁ = సూర్యునిని, కనుఁగొనమి = చూడ లేకుండుట, ఐనట్లుగా, అజ్ఞాన చక్షువు = జ్ఞానమయముకాని చూపుగలవాఁడు, అటుఁ = జ్ఞాననయనుండు చూచినరీతిగా, ఆత్మఁ = పరమాత్మునిని, కనఁడు = చూడఁడు.

తా. జ్ఞానంబయిన చూపుగల వానికే సర్వవ్యాపియును సచ్చిదానందమయుండును నయిన పరమాత్మునిం గనుంగొన వీలగును. గ్రుడ్డివాఁడు ప్రకాశమానంబుగా సూర్యుండు వెలుంగుచున్నప్పటికిని అతనిని జూడఁజాలని యట్లు అజ్ఞాన నయనుండు పరమాత్మునిని గాంచుటకు వీల్గాదు. శ్రవణాదుల వలన విచారణము గావించి యెఱుకఁ జెందినవాఁడు జ్ఞాని. శరీరేంద్రియములు మొదలయిన వానిని ఆత్మగా భ్రమించిన వాఁడు అజ్ఞాని. జ్ఞానికిఁ బరమాత్ముఁడు కన్పట్టును. అజ్ఞాని కాంచలేనంతలో పరమాత్ముఁడు లేఁడనఁదగునా ?

(పయి రెండు శ్లోకములకుఁ దెలుఁగు పద్యములు దోమా-వేంకటస్వామి గుప్తగారిచే పాఠాంతరములుగా రచియింపఁబడినవి).

అవతారిక. ఆత్మానుభవం బుండినప్పటికిని శ్రవణమన నాద్యభ్యాసములేనిచో స్వల్పముగా తెల్వి దప్పును గనుక శ్రవణ మననాదులను తప్పక చేయుచుండ వలయు నని సోదాహరణంబుగా శ్రీమదాచార్యుల వారు తెల్పుచున్నారు.

శ్లో॥ శ్రవణాదిభిరుద్దీప్త, జ్ఞానాగ్ని పరితాపితః।
జీవ స్సర్వ మలాన్ముక్తః, స్వర్ణవ ద్ద్యోత తే స్వయమ్॥

కం॥ శ్రవణాదుల నుజ్జ్వలమగు।
నవగతి యను వహ్నిఁ దప్తుఁడగు కూటస్థుం।
డు విశిష్టమలచ్యుతుఁడై।
సువర్ణముకరణిఁ దనంత శోభాఢ్యుఁడగున్॥

శ్రవణ + ఆదులన్ = శ్రవణము మననము మొదలయినవానిచేత, ఉజ్జ్వలము + అగు = ప్రకాశించునదగు, అవగతి = జ్ఞానము, అను, వహ్నిన్=అగ్నియందు, తప్తుఁడు= (కాఁచేబడినవాఁడు, అగు, కూటస్థుండు=(ప్రత్యగాత్మ-జీవుఁడు) విశిష్టమలచ్యుతుఁడు + ఐ=సమస్తమయిన దోసఁగుచే విడువఁబడినవాఁడు + ఐ, సువర్ణముకరణి = బంగారువలె, తనంతన్= తనయంతటనే, శోభా + ఆఢ్యుఁడు + అగున్ = కాంతిగలవాఁడు అగును.

తా. బంగారును ఇతర లోహములయొక్క మాలిన్యము క్రమ్మినప్పుడగ్ని సంస్కారంబున నక్కాంచనము యొక్క మాలిన్యంబంతయును తొలంగిపోయి బంగారు స్వయముగాఁ బ్రకాశించురీతిగా పరబ్రహ్మ స్వరూపుండయిన

జీవుని శ్రవణాదులవలన సంసార సంబంధాజ్ఞానము తొలంగి జ్ఞానమయంబయిన స్వయంప్రకాశము చెలంగును.

(రూపకాలంకారము)

అవతారిక. ఈ రీతిని పరిశుద్ధినొందిన ప్రత్యగాత్ముండు బ్రహ్మస్వరూపాంతఃకరణ ప్రతిబింబితుండై తనను జెందియుండు నజ్ఞానంబును వినాశంబునొందించుకొని సూర్యునివలె నన్నింటిని ప్రకాశము నొందింపుచుఁ దాను బ్రకాశించు నని శ్రీ జగద్గురువులవారు సెలవిచ్చుచున్నారు.

శ్లో॥ హృదాకాశోదితో హ్యాత్మా బోధభాను స్తమోఽపహృత్ ।
సర్వవ్యాపీ సర్వధారీ, భాతిసర్వం ప్రకాశతే ॥

కం॥ హృదయాంబర జనితుండును ।
విదళితతమసుండు సర్వవి స్తృతి భరణా ।
స్పదుఁడగు నప్పరమాత్ముఁడు ।
చిదర్కుఁడై తేజరిలు విశిష్టము వెలయన్ ॥

టీక, హృదయ + అంబర జనితుండును = హృదయంబు అను నాకసంబునుండి యేర్పడినవాఁడును, విదళిత తమసుండు = నశింపజేయఁబడిన అజ్ఞానము (చీఁకటి) గల వాఁడును, సర్వవిస్తృతిభరణ + ఆస్పదుండు = అంతటను వ్యాపించుట- అన్నింటిని భరించుట అను సర్థ్వతలు కల వాఁడును, అగు, ఆ, పరమాత్ముఁడు, చిత్ + అర్కుఁడై =జ్ఞాన సూర్యుఁడై, విశిష్టము=సమస్తమును, వెలయన్ = ఒప్పఁగా, తేజరిలున్ = ప్రకాశించును.

తా. ఏరీతిగా సూర్యుఁడు ఆకాశమునందలి చీఁకటిని బోఁగొట్టి వ్యాపించి తనకుదాఁ బ్రకాశింపుచు నన్నింటిని వెలుంగజేయు తెఱంగున అంతఃకరుణంబునందు అఖండాకారకృతి రూపంబుతో నుదయించి పరమాత్ముఁడు తనకుఁదాఁ బ్రకాశింపుచు నన్నింటిని దనయందే ప్రకాశింపఁజేయు సఖండానందమయుండై వెలుంగును.

అవతారిక. తెల్వి లేనప్పుడు చేసిన పాపంబులు పోవుటకు తప్పక తీర్థయాత్రలు మొదలయినవి చేయవలయు నను ననుమానంబునకు నాత్మ తీర్థస్నానంబు గావించువారి కే పాపంబులు నేమాత్రమును దాఁకవు గనుక వారికి నేకర్మంబుతోను సనవసరంబని శ్రీవారు ఆనతి యిచ్చుచున్నారు.

శ్లో॥ దిగ్దేశకాలాద్య నపేక్ష్యసర్వగం ।
శీతాదిహృన్నిత్య సుఖం నిరంజనం ।
యస్స్వాత్మ తీర్థంభజతే వినిష్క్రియః ।
స సర్వవి త్సర్వగతోఽమృతో భవేత్ ॥

కం॥ నిరతసుఖ నిరంజన సు ।
స్థిరదివ్యము కాలదేశదిక్ప్రముఖ నిమి ।
త్తరహితము శైత్యాద్య ప ।
హరణమునై స్వాత్మతీర్థ మఖిలమయమగున్ ॥

ii కం॥ త త్తీర్థరాజసేవాఽఽ ।
యత్తుఁడయి వినిష్క్రియుఁడగు నాతఁడు నిహతో ।
త్పత్తిలయుఁడు సర్వమయుఁడు ।
విత్తాఖిలవిషయుఁ డగుచుఁ బెంపు వహించున్ ॥

టీక. (i) నిరతసుఖ = అంతులేని సౌఖ్యముగలదియును, నిరంజన = చేమురు (చేరిక) లేనిదియును, సుస్థిరదివ్యము - ఎడతెగక బాగుగా నుండునదియును, కాల = అర్ధోదయాది కాలభేదమును, దేశ = పుణ్యక్షేత్రాది దేశభేదమును, దిక్ + ప్రముఖ నిమిత్తరహితము = ఉత్తరము మొదలయిన దిక్కుల భేదమును మొదలయినవి లేనిదియును, శైత్య+ఆది+అపహరణము=జలుబు మొదలయినదానిని బో.గొట్టునది(స్నానములు ఒక్కొక్కప్పుడు జలుబును గల్గించును) యును (అనఁగా చలి వేఁడిమి మొదలుగాఁ గల ద్వంద్వములకు మించేఁ జేయునదియును)ఐ, స్వ + ఆత్మతీర్థము = తాను అనుతీర్థము, అఖిలమయము + అగుఁ = అంతటను నిండునదియగును. (ii)తత్ + తీర్థరాజ =శ్రేష్ఠమయిన యా తీర్థముయొక్క, సేవా + ఆయత్తుఁడు = సేవకు సిద్ధపడి, వినిష్క్రియుఁడు+అగు = నైష్కర్మ్యము నొందునట్టి, ఆతఁడు, నిహత+ఉత్పత్తిలయుఁడుఁ = జననమరణములు లేనివాఁడును, సర్వమయుఁడును - అన్నియును నగు వాఁడును, విత్త + అఖిలవిషయుఁడును=అన్నింటిని జెందినవాఁడును, అగుచుఁ = అయి, వెంపువహించుఁ = ప్రకాశించును.

శ్రీ దో. వేం. గుప్తగారి పాఠాంతరపద్యము.

గీ॥ పంచపాది అలరు దిగ్దేశకాలామలావపడక ।
సౌరిదిశితాదిహర నిత్యసుఖము నాత్మ ।
తీర్థము నిరంజనముఁ గర్మ తెరువు వోని ।
యేఁడు కొలుచు-వాఁడఖిలంబు నెఱుఁగు-నెల్ల ।
యెడలఁ నిండును-నుండుఁదా నెల్లయపుడు ॥

టీక. అలరు = ఒప్పునట్టి, దిక్ + దేశ + కాల + ఆదులు = దిక్కులు దేశము కాలము మొదలయిన వానిని గూర్చి, ఆసపడక = కోర్కినొందక, సారిదిక్ = బాగుగా, శీత + ఆది హర = చేలి మొదలయిన వానిని (ద్వంద్వములను) హరించునదయిన, నిత్యసుఖమును = ఎడ తెగని సౌఖ్య స్వరూపమయిన, నిరంజనమున్ = సుఖదుఃఖముల యొక్క సంబంధము (అంటుఁబడి) లేనిది (అగు), ఆత్మతీర్థమున్ = పరమాత్మ అను తీర్థమును, కర్త (యొక్క), తెరువు = మార్గము(లో), పోని, ఏఁడు = ఎవఁడు, కొల్చు(నో), వాఁడు, అఖిలంబును = సమస్తమును, ఎఱుఁగును = తెలియును, ఎల్ల యెడలను నిండును, ఎల్ల యపుడును ఉండును.

తా. చర్మచక్షువునకుఁ దెలియునట్టి యుత్తరము తూర్పు మొదలయిన దెసలును బదరి మొదలయిన ప్రదేశములును అర్ధ సూర్యోదయము మొదలయినకాలములును అనువానిని గమనించి స్నానంబు గావించినంత ఫలానుభవంబయిన పిమ్మట మరల జన్మింపవలసియుండును. ఆత్మతీర్థమునకు దిగ్దేశ కాలాదిభేదంబులు లేవు. పరిపూర్ణంబయినది. దుఃఖము లేనిది. నిత్యస్వరూపంబయినది. జననమరణదుఃఖ నివారణము చేయునది. కాఁబట్టి యీ తీర్థంబును బాహ్య తీర్థంబులతోఁ బోల్పరాదు. కాఁబట్టి యీ గ్రంథముయొక్క భావంబును బాగుగా నెఱింగినవాఁడు, ఆత్మతీర్థమునందు స్నానంబు గావించి పుణ్యపాపంబులు లేక జననమరణ దూరుండై కర్మము లేనివాఁడై ద్వంద్వాతీతుఁడై నిత్యానందమయుండై అంతటను నిండినవాఁడై యుండును.

అనుబంధము.

పంచీకరణ వివరణము.

(12-వ, శ్లోకము వివరణమునకు ననుబంధము.)

పంచీకరణంబు:— పంచభూతంబులయిన పృథివ్యప్తేజోవాయ్వాకాశంబులలో నొక్కొక్కదానిని గైకొని దానిని మరల నైదయిదు భాగంబులు గావించిన పిమ్మట మరల నేకీభవింపఁజేయుట.

పరస్పరంబును గలుపు పద్ధతి.

పంచభూతములలోఁ నొక్కొక్కదానిని ప్రారంభమునందు 2 భాగంబులు చేయునది. ఆ రెండు భాగములలో ఒక భాగమును ప్రత్యేకముగానుంచి రెండవదానిని 4 భాగములు గావించునది. అట్లు భాగించిన 4 భాగములను ప్రత్యేకముగా నుంచిన యితర భూతములయొక్క భాగంబులతోఁ జేర్చుటం జేసి పంచీకరణం బేర్పడుచున్నయది.

ఉదాహరణము:—మొలిభూతము పృథివి. దానిని 2 భాగములుచేసి యొకభాగమును ప్రత్యేకంబుగా నుంచి 2-వ భాగమును 4 భాగములు గావించి ఆ 4 భాగములను ప్రత్యేకంబుగా నుంచిన పృథ్వీ భాగంబుతోఁ జేర్పక అప్తేజోవాయ్వాకాశంబు లనఁబడునట్టి మిగిలిన 4 మహాభూతముల యొక్క నాలుగేసిగా విభజింపఁబడిన భాగంబులతోఁ జేర్పవలయును, ఇదేపద్ధతిగా గ్రహింపవలయును.

పయిన(జెప్పినరీతిని జేర్చుటవల్ల(గలుగునట్టి మనస్సు మున్నగువానియొక్క పేళ్లను తెల్లముగా(దెల్పుట కిక్కడ నొక పటము వ్రాయ(బడుచున్నది.

	ఆత్మ	స్థూలపంచీకరణము			
ఆ.	(ఆకాశము) అంతఃకరణము	మనస్సు	బుద్ధి	చిత్తము	అహంకారము
వా.	సమాన వాయువు	(వాయువు) వ్యానము	ఉదానము	ప్రాణ వాయువు	అపానము
తే.	శ్రోత్రము	త్వక్	(తేజస్సు) చక్షుస్సు	రసన	ఘ్రాణము
అప్.	శబ్దము	స్పర్శము	రూపము	రసము (జలము)	గంధము
పృ.	వాక్కు	పాణి	పాదము	ఉపస్థ	వాయువు (పృథివి)
	ఆకా.	వాయు.	తేజో.	అప్.	పృథివి.

ఆకాశము.

దీనిని 4 భాగములుగా(జేసి వానితో ఇతర భూతభాగములు చేర్చుటంజేసి యేర్పడు తత్త్వములు.

(1) 4 గా భాగింప(బడిన ఆకాశభాగము ఒకదానితో 4 గా భాగింప(బడిన పృథివీభాగము చేరుటచే = అహంకారము పుట్టినది.

(2) అట్టి ఆకాశభాగము + అట్టి జలభాగము = చిత్తము.

(3)—డి— + అట్టి తేజోభాగము = బుద్ధి.
(4)—డి— + అట్టి వాయుభాగము = మనస్సు.
4 గా భాగింపఁబడని సగము ఆకాశము అంతఃకరణము.

వాయువు-వాయువులు.

వాయుభాగములు 4 టిలో ఒకటి + పృథివి 4 భాగములలో 1 = అపానము.

—డి— + అప్ ... ... ప్రాణవాయువు,
—డి— + తేజస్సు ... ... = ఉదానము.
—డి— + ఆకాశము ... ... = సమానము
విభజింపఁబడని సగము వాయువు వ్యానము.

తేజస్సు (అగ్ని) (జ్ఞానేంద్రియములు)
అగ్ని 4 వభా. + పృథ్వీభా. = ఘ్రాణము
—డి— + ఆప్ ... = రసన
—డి— + వాయు ... = త్వక్
—డి—ఆకాశ ... = శ్రోత్రము
విభజింపఁబడని ½ తేజస్సుభా. చక్షుస్సు.

జలము (అప్) (విషయములు) ఆప్‌భా:-
భా + పృథ్వీభా. = గంధము.
—డి— + తేజోభాగము = రూపము.
—డి— + వాయు ... ... = స్పర్శము.

—డి— + ఆకాశ ... ... = శబ్దము.

భాగింపని జలార్ధాంశము రసము.

పృథివి (కర్మేంద్రియములు)

పృథ్వి భా + జల భా = ఉపస్థ.

—డి— + తేజోభా. = పాదము.

—డి— + వాయుభా = వాణి.

—డి— + ఆకాశభా = వాక్కు.

భాగింపని పృథివి అర్ధాంశము = వాయువు.

పంచీకరణముల కలగలపు.

పృథివీకదంబము—అహంకా. అపాన. ఘ్రాణేంద్రి. గంధము. పాయ్వింద్రియము.

అప్ ... ... = చిత్తము. ప్రాణవా. రసనేంద్రి. రస ఉపస్థ.

తేజస్సు. ... = బుద్ధి. ఉదానవా. చక్షురిం. రూప. పాదము.

వాయు ... = మనస్సు - వ్యానవా. త్వగింద్రి. స్పర్శ ము. వాణి.

ఆకాశ ... =అంతఃకరణము. సమానవా. శ్రోత్రేంద్రి. శబ్దము. వాక్కు.

ఇయ్యది పంచీకరణ వివరణము.

పంచీకరణ నిరూపణ పటము.

	పృథ్వీభాగము.	అప్పుభాగము.	తేజోభాగము.	వాయుభాగము.	ఆకాశభాగము.
పృథ్వీభాగములు.	$\frac{1}{2}$ పృ = పాయ్వింద్రియము	$\frac{1}{8}$ పృ + అప్పు = ఉపస్థేంద్రియము	$\frac{1}{8}$ పృ + $\frac{1}{8}$ తే = పాదేంద్రియము	$\frac{1}{8}$ పృ + $\frac{1}{8}$ వా = పాణీంద్రియము	$\frac{1}{8}$ పృ + $\frac{1}{8}$ ఆ = వాగింద్రియము
అప్పుభాగములు.	$\frac{1}{8}$ అప్పు + $\frac{1}{8}$ పృ = గంధము	$\frac{1}{2}$ అ = రసము	$\frac{1}{8}$ అ + $\frac{1}{8}$ తే = రూపము	$\frac{1}{8}$ అ + $\frac{1}{8}$ వా = స్పర్శము	$\frac{1}{8}$ అ + $\frac{1}{8}$ ఆ = శబ్దము
తేజోభాగములు.	$\frac{1}{8}$ తే + $\frac{1}{8}$ పృ = ఘ్రాణేంద్రియము	$\frac{1}{8}$ తే + $\frac{1}{8}$ అ = రసనేంద్రియము	$\frac{1}{2}$ తే = చక్షురింద్రియము	$\frac{1}{8}$ తే + $\frac{1}{8}$ వా = త్వగింద్రియము	$\frac{1}{8}$ తే + $\frac{1}{8}$ ఆ = శ్రోత్రేంద్రియము
వాయుభాగములు.	$\frac{1}{8}$ వా + $\frac{1}{8}$ పృ = అపానవాయువు	$\frac{1}{8}$ వా + $\frac{1}{8}$ అ = ప్రాణవాయువు	$\frac{1}{8}$ వా + $\frac{1}{8}$ తే = ఉదానవాయువు	$\frac{1}{2}$ వా = వ్యానవాయువు	$\frac{1}{8}$ వా + $\frac{1}{8}$ ఆ = సమానవాయువు
ఆకాశభాగములు.	$\frac{1}{8}$ ఆ + $\frac{1}{8}$ పృ = అహంకారము	$\frac{1}{8}$ ఆ + $\frac{1}{8}$ అ = చిత్తము	$\frac{1}{8}$ ఆ + $\frac{1}{8}$ తే = బుద్ధి	$\frac{1}{8}$ ఆ + $\frac{1}{8}$ వా = మనస్సు	$\frac{1}{2}$ ఆ = అంతఃకరణము

ఆయా భూతభాగములు ఇతర భూతభాగములతో చేరునప్పుడు $\frac{1}{8}$, $\frac{1}{8}$ భాగములు చేరును. ఈ రీతిగా ప్రతి భూతముయొక్క $\frac{1}{8}$ భాగములు నాలుగే యితర భూతభాగములతో చేరును. మిగిలిన $\frac{1}{2}$ భాగములు ఇతరభూతభాగములతో చేరవు. ఆ రీతి పయిని పటమువల్ల తెలియ నగును.

ఈ పుస్తకములు వలయువారీ దిగువ అడ్రసుకు వ్రాయవలయును.

(1) జె. కృష్ణరావుగారు, బి,యె. బి.యల్. (వక్కీలు) చిత్తూరు.

(2) విద్వాన్. టి. ఆరుముగం పిళ్లెగారు, పండితులు. ముత్యాలుపేట హైస్కూలు, మదరాసు. జి. టి.

(3) శ్రీ కవిభూషణ శతావధాని, విద్వాన్, దోమా. వెంకటస్వామి గుప్తగారు. 35-37 తంబుచెట్టివీధి . మద్రాసు.